ప్రజాశక్తి
అనంతపురం

శుక్రవారం
జనవరి-5
2018

పేజీలు: 12



సభలో మాట్లాడుతున్న భరద్వాజ

భళారే... బళ్లారి రాఘవ..

అత్యంత వైభవంగా ముగిసిన బళ్లారి రాఘవ ఉత్సవాలు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

' భళారే... బళ్లారి రాఘవ'. అన్న చందంగా సాగింది మూడు రోజుల పాటు బళ్లారి రాఘవ ప్రజా సాంస్కృతిక ఉత్సవాలు. గురువారం నాటితో ఈ ఉత్సవాలు ముగిశాయి. ప్రజానాట్యమండలి 9వ రాష్ట్ర మహాసభలను పురష్కరించుకుని నిర్వహించిన ఈ ఉత్సవాలు అనంతపురం నగరంలో వైభవంగా జరిగాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన కళాకారుల చేపట్టిన ప్రదర్శనలతో నగరంలో ఒక సాంస్కృతిక వాతావరణాన్ని కల్పించాయి. సాయంత్రం వేళల్లో ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఒక పండుగ సందడి కొనసాగింది. వేమన, గురజాడ, అల్లూరి సీతారామారాజు వంటి మహనీయుల నృత్యరూపకాలు ఆకట్టుకునే విధంగానూ, ఆలోచింపజేసే విధంగానూ సాగాయి. మొదటిరోజైన మంగళవారం జరిగిన బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది కళాకారులు నగరానికి విచ్చేశారు. వారి కళల ప్రదర్శనతో నగరంలో సందడి నెలకొంది. వీటి ప్రారంభోత్సవానికి సినీ నటులు ఎల్‌బి.శ్రీరాం, మాదాల రవిలు విచ్చేయడం ఉత్సావాలకు ఒక ఊపును తీసుకొచ్చాయి. ఆఖరి రోజు సినీ దర్శకులు, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ వచ్చి ఇందులో పాలుపంచుకోవడంతో పాటు కళాకారులకు ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరాన్ని తెలియజేసే ప్రయత్నం చేశారు. మూడు రోజుల పాటు జరిగిన కళల ప్రదర్శనకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి అమితాసక్తితో చూడటం చూస్తే కళలకు ఇంకా ఆదరణ తగ్గలేదని చెప్పవచ్చు. ప్రాచీన కళలు, నాటక ప్రదర్శనల పట్ల ప్రజల్లో ఆసక్తి తగ్గలేదని చెప్పడానికి బళ్లారి రాఘవ ప్రజా సాంస్కృతిక ఉత్సవాలు ఎంతగానో దోహదపడ్డాయని చెప్పవచ్చు. ఉత్సవాలు సామాన్యుల్లో ఈ రకమైన ఉత్సాహాన్ని నింపగా మహాసభలు రాష్ట్ర వ్యాప్తంగానున్న ప్రజానాట్యమండలి కళాకారులకు తమ కళల ప్రదర్శన బాధ్యతను తెలియజేసే విధంగా సాగాయి. దేశంలోనూ, రాష్ట్రంలోనూ నేడున్న పరిస్థితులు, కళాకారుల ఇక్కట్లు తదితర అంశాలపై రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన 300 మందికిపైగా ప్రతినిధులు చర్చించారు. భావ ప్రకటన స్వేచ్ఛ మీద జరుగుతున్న

వార్త 4లో





నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న కళాకారులు, బళ్లారి రాఘవ ప్రజాసాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా నాటక ప్రదర్శన చేపడుతున్న కళాకారులు

ప్రజలను చైతన్య పరచాలి

ఉత్సవాల్లో సినీ దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

దేశంలో నేడున్న పరిస్థితుల్లో ప్రజలను మరింత చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రజా కళాకారులపై ఉంది అని సినీ దర్శకులు, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ పేర్కొన్నారు. బళ్లారి రాఘవ ప్రజా సాంస్కృతిక ఉత్సవాలు మూడవ రోజైన గురువారం నాటి కార్యక్రమాలను తమ్మారెడ్డి భరద్వాజ ప్రారంభించారు. ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎన్.ఈశ్వరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో నేటి పరిస్థితులు చూస్తే ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని చెప్పారు. ప్రజలను జాగురుకత చేసి వారిలో చైతన్యం నింపే బాధ్యత ప్రజాకళాకారులపై ఉందని పేర్కొన్నారు. గతంలో అటువంటి కృషి జరిగిందన్నారు. ఒకప్పుడు సినిమాను బతికించిందే ప్రజానాట్యమండలి అన్నారు. దీని నుంచి అనేక మంది మహానటులు విచ్చేసారని గుర్తు చేశారు. అయితే నేడు కాస్తా బలహీనపడినట్టు కనిపిస్తోందన్నారు. మరోమారు ప్రజానాట్యమండలి ద్వారా ప్రజాకళాకారులు నడుం బిగించి ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు రూపొందించాలని పిలుపునిచ్చారు. సిఆర్‌డిఎ సంస్థ ప్రతినిధి సత్యబోస్ మాట్లాడుతూ 80వ

వార్త 4లో



రాప్తాడులో పించన్ కోసం అధికారులను నిలదీస్తున్న మహిళ

జన్మభూమిలో నిరసనలు.. నిలదీతలు

జిల్లా వ్యాప్తంగా గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమం నిరసనలు.. నిలదీతల మధ్య సాగింది. రాప్తాడు మండలం బుక్కచెర్ల గ్రామంలో నిర్వహించిన జన్మభూమిలో పింఛన్ కోసం సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళలు అధికారులను నిలదీశారు. కణేకల్లు మ ండలంలో జరిగిన జన్మభూమిలో స్థానిక సమస్యలపై గ్రామస్తులు అధికారులను నిలదీశారు.

వార్తలు లోపలి పేజీలో..

జావాబు లేదాయే..!

♦ ఫార్మ్-డి విద్యార్థుల భవిష్యత్తు ఏదీ..? ♦ కొలువు కోసం కోటి ఆశలతో ఎదురుచూపులు

చదివిన చదువుకు ఉద్యోగ భరోసా లేదు..! ఆరు సంవత్సరాలు కష్టపడి చదివి.. రూ.10లక్షలు వెచ్చించి నిరుద్యోగాన్ని భరించాల్సిన దుస్థితి నెలకొంది డాక్టర్ ఆఫ్ ఫార్మసీ (ఫార్మ్‌డి) విద్యార్థుల పరిస్థితి. తమ భవిష్యత్తు ఏమిటని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. కష్టపడి చదివించిన తమ తల్లిదండ్రులకు ఏ విధంగా మొహం చూపించాలో తెలియటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని డాక్టర్ ఆఫ్ ఫార్మసీ (ఫార్మ్‌డి) విద్యార్థులు వారం రోజులుగా కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేపడుతున్నారు.

వార్త 6వ పేజీలో....



నిరసన తెలుపుతున్న ఫార్మ్‌డి విద్యార్థులు

వికలాంగుల పట్ల చిన్నచూపు తగదు

ప్రజాశక్తి- ఎస్కేయూ

వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తే అందరితో సమానంగా రాణిస్తారని వైస్ ఛాన్సలర్ కె.రాజగోపాల్ అన్నారు. అంధుల దినోత్సవం సందర్భంగా పంగలరోడ్డు వద్దనున్న అందుల పాఠశాల విద్యార్థులకు ఎస్కేయూ బిఇడి కళాశాల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ ఛాన్సలర్ కె.రాజగోపాల్ హాజరయ్యారు. వికలాంగులు ఏమాత్రం తక్కువ కాదన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ లజపతిరాయ్, ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య, రెడ్డి వెంకటరాజు, బిఇడి కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ఆర్ట్స్ కళాశాల జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో బహిరంగ మల విసర్జన రహిత కారక్రమంలో భాగంగా ఎస్ఎస్ఎస్ విద్యార్థులు ఓడిఎఫ్ఐ ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ నగర్ పంచాయతీ కాలనీలో నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రాజీవ్ కాలనీలో విస్తృతంగా పర్యటించి ప్రతి వ్యక్తి మరుగుదొడ్లను నిర్మించుకుని ఉపయోగించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.రంగస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ పిఒ శ్రీధర్, అధికారులు శ్రీరాములు, సలీం, సుధాకర్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

మండల పరిదిలోగల బూదిలి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ మైదానంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్‌మాస్టర్ జనార్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా జడ్జీలుగా మహాలక్ష్మి, అరుణకుమారి, కంపెనీ డిస్ట్రిబ్యూటర్ జహీర్, కంపెనీ సేల్స్ ఆఫీసర్ కె.ఆదినారాయణ మహేష్ హాజరై ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో మొదటి బహుమతికి ఎన్.గౌతమి, రెండవ బహుమతి సుజాత, మూడవ బహుమతి పద్మావతి గెలుచుకున్నారు. మిగిలిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఇందులో మొత్తం 55 మంది మహిళలు పాల్గొన్నారు.

ఓడిఎఫ్‌పై విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

పట్టణంలోని సప్తగిరి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఐదు టీమ్‌లుగా ఏర్పడి పట్టణంలో పలు ప్రాంతాలలో ర్యాలీ, సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లతో అంటువ్యాధులు దూరమవుతాయని, పరిసరా పరిశుభ్రత పాటించాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రతి ఇంటికి వెళ్లి వ్యక్తిగత మరుగుదొడ్లపై సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్‌రెడ్డి, ఎఓ గంగిరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ ఉపేంద్ర, ఎన్ఎస్ఎస్ అధికారులు మంజునాథ్, షాషావలి ఖలీల్‌భాషా, కరణం గోపీనాథ్‌రావు, ప్రకాష్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ట్యాంకర్ డ్రైవర్లకు లైసెన్సులు తప్పనిసరి

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

పట్టణంలో నీటిసరఫరా ట్యాంకర్ల డ్రైవర్లకు తప్పనిసరిగా లైసెన్సులువుండాల్సిందేనని వన్‌టౌన్, టూ టౌన్‌సిఐ చిన్న గోవిందు, తమీమ్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం మేళాపురం సమీపంలో జరిగిన ప్రమాదంపై పోలీసులు స్పందించి గురువారం పట్టణంలో వున్న నీటి సరఫరా ట్యాంకర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు ఓనర్లతో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్యాంకర్ ఓనర్లు తప్పనిసరిగా లైసెన్స్ ఉన్న డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంగిస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాప్తంగా ఉన్న ట్యాంకర్ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

కియా రాకతో పెనుకొండకు మహర్ధశ

ఎమ్మెల్యే బికె పార్థసారథి

ప్రజాశక్తి-రొద్దం

కియా కంపెనీ రావడంతో పెనుకొండ రూపురేఖలు మారిపోతున్నాయని ఎమ్మెల్యే బికె పార్థసారధి పేర్కొన్నారు. గురువారం రొద్దం మండల పరిధిలోని కోగిరి గ్రామంలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే బికె పార్థసారధి, జన్మభూమి రాష్ట్ర ప్రత్యేకాధికారి రవికుమార్, పెనుకొండ ఆర్‌డిఒ రామ్మూర్తి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా గొల్లపల్లి రిజర్వాయర్‌కు నీరు తీసుకురావడంతో కియా కంపెనీ పెనుకొండకు వరంలాగా వచ్చిందన్నారు. ఈ మేరకు రూ.13వేల కోట్లు కియా కంపెనీ ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల వారికి ఇక్కడ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. కొగిరి చెరువుకు హంద్రినీవా కాలవ ద్వారా మొబైల్ లిఫ్ట్ ఏర్పాటు చేసి చెరువుకు నీరు ఇస్తామని హామీ ఇచ్చారు. రహదారులకు రూ.3కోట్ల వరకు వెచ్చించి తారురోడ్లు పూర్తి చేశామన్నారు. పెనుకొండ, పావగడ రోడ్డు విస్తరణ పనులకు రూ.30 కోట్లు వెచ్చించినిట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదవేంద్ర, సింగల్ విండో అధ్యక్షులు టైలర్ ఆంజనేయులు, రొద్దం మాజీ ఎంపిపి నరసింహులు, నరహరి, జడ్పీటీసీ చిన్నప్పయ్య, అశ్వర్ధనారాయణ, హౌసింగ్ ఎఇ శ్రీనివాసులు, అగ్రికల్చర్ ఆఫీసర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బికె పార్థసారథి

సమస్యలపై విద్యార్థుల బైఠాయింపు

ప్రజాశక్తి-ఎస్కేయూ

విశ్వవిద్యాలయంలో సెంట్రల్ లైబ్రరీ నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని ....విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జన్మభూమిలో పాల్గొన్న వైస్ ఛాన్సలర్ కె.రాజగోపాల్, రిజిస్ట్రార్ కె.సుధాకర్‌బాబు ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ప్రస్తుతం పోటీ పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా లైబ్రరీకి అనుసంధానంగా ఉన్న రీడింగ్ హాల్‌ను 24 గంటలపాటు తెరిచి ఉంచాలని డిమాండ్ చేశారు. గతంలో ఇదే విషయంపై విసి, రిజిస్ట్రార్‌కు విన్నవించినా స్పందించకపోవడం సరికాదన్నారు. చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని నాయకులు హితవుపలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు జయచంద్రారెడ్డి, హేమంత్‌కుమార్, రాజేష్, అంజి, రాజశేఖర్, శంకర్‌నాయక్, శేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చౌకదుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-పెనుకొండ రూరల్

మండల పరిధిలోని మునిముగు, గుట్టూరు గ్రామాల్లో చౌకదుకాణాలై దాడులు చేసి కేసు నమోదు చేసినట్లు తూనికలు, కొలతలశాఖాధికారి శంకర్ తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మునిమడుగు, గుట్టూరు గ్రామాల్లో చౌక దుకాణాల్లో తూకం తక్కువ ఇస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపించడంతో గురువారం మునిమడుగు 23వ ఎఫ్‌పి షాపు, గుట్టూరు 21వ షాపులో దాడులు నిర్వహించామన్నారు. దుకాణాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తూకాలలో ఉన్న రాళ్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తూనికలు, కొలతల అధికారులుపాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-పెనుకొండ రూరల్

మండల పరిదిలోని వెంకటరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిదిలో పలుసమస్యలు పరిష్కరించాలని సిపిఎం 12వ వార్డు రమేష్, జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే బికె పార్థసారధికి వినతి సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకటరెడ్డిపల్లి గ్రామంపెనుకొండ పుట్టపర్తి ప్రధాన రహదారి తారురోడ్డు సగం వేసి అర్ధాంతరంగా ఆపివేశారు. దీనివల్ల వాహనాల రాకపోకలవల్ల గృహాల్లోకి దుమ్ము, దూళి మట్టి చేరుతోంది. వెంటనే తారురోడ్డు వేయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తిమ్మాపురంఆరోగ్య ఉపకేంద్రం శిథిలావస్థలో ఉండి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. ఎస్సీకాలనీలో తాగనీటిసమస్య తీవ్రంగా ఉందని చెప్పారు. పెద్దమ్మదేవాలయం వద్ద తాగునీటి ట్యాంకు ఏర్పాటు చేయాలని తదితర అంశాలపై వినతి సమర్పించినట్లు తెలిపారు.

కేంద్రంలో బిసి మంత్రి శాఖ ఏర్పాటు చేయాలి

బిసిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో బిసిల సంక్షేమానికి కేంద్రంలో మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 58 శాతం జనాభా ఉన్న బిసిలను పట్టించుకునే నాథుడే లేడని కేవలం ఓట్ల కోసం మాత్రమే వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో చట్ట సభల్లో రిజర్వేషన్లు బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 110 వాగ్ధానాలను బిసిలకు ఇచ్చారని ఒక్క హామి కూడా అమలు చేయలేదన్నారు. బిసి సంక్షేమ శాఖ కార్పొరేషన్లలో నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. వసతిగృహాల్లో సన్న బియ్యం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. బిసి కమిషన్ కు చట్ట బద్ధత కల్పించాలని, ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ లు కల్పించాలని కోరారు. నిరుద్యోగ యువతకు పరిశ్రమలు స్థాపించేందుకు 50 శాతం రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిసి సురేష్, సాంబశివుడు, మారుతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సభలో వృద్ధురాలికి అస్వస్థత

ప్రజాశక్తి - సోమందేపల్లి

మండల పరిధిలోని కేతగానిచెరువు గ్రామానికి చెందిన గంగమ్మ(70) అనే వృద్ధురాలు పింఛన్ కోసం అర్జీ ఇవ్వడానికి వచ్చి జన్మభూమిలో సొమ్మసిల్లి పడిపోయిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. అనాథగా జీవిస్తున్న ఆమె గత మూడేళ్ళుగా పింఛన్ కోసం అధికారులు,నాయకుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగింది. వారు కరుణించకపోవడంతో ఐదవవిడత జన్మభూమిలోనైనా న్యాయం జరుగుతుందని వచ్చి ప్రతిజ్ఞ చేసే సమయంలో సొమ్మసిల్లి పడిపోయింది. గ్రామస్తులు ఆమెను లేపి ప్రథమ చికిత్స కోసం వైద్యుల వద్దకు తీసుకెళ్లారు. అనాథగా ఉన్న ఆమెకు పింఛన్ మంజూరుచేయకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆమెను 108 వాహనంలో హిందూపురం ఆసుపత్రికి తరలించారు. అధికారికంగా పింఛన్ మంజూరు చేస్తామని అక్కడున్న అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు ప్రకటించకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజినేయరెడ్డి, జెడ్పిటిసి వెంకరమణ, ఎంపిడిఒ నాగన్న, సర్పంచులు సంజయ్‌కుమార్, రామాంజినేయులు తదిరులు పాల్గొన్నారు.



స్పృహ కోల్పోయిన వృద్ధురాలు

అడుగడుగునా నిలదీతలు

నిరసనల మధ్యనే జన్మభూమి - మాఊరు

ప్రజాశక్తి- హిందూపురం టౌన్

5వ విడత జన్మభూమి- మాఊరు ప్రారంభమైన మూడవరోజు గురువారం అడుగడుగునా ప్రజా సమస్యలపై కౌన్సిలర్లు, ప్రజలు అధికారులను పాలకులను నిలదీశారు. పట్టణంలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం మూడవ వార్డు శాంతినగర్, 10వ వార్డు లక్ష్మీపురి డిపెప్ స్కూల్, 22వ వార్డు గాంధీనగర్ రవీంద్రనాథ్ ఠాగూర్ స్కూల్, 30వ వార్డు న్యూహస్నాబాద్, డా.ఫక్రుద్దీన్ ఉర్దూ పాఠశాలలో ఆయా వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. 3వ వార్డులో జరిగిన కార్యక్రమంలో అధికారులు లేకపోయినప్పటికి కేవలం రాజకీయ నాయకులతో జన్మభూమిని రాజకీయ సభగా కొనసాగించారు. లక్ష్మీపురం డిపెప్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తూతూ మంత్రంగా ముగించుకొని వచ్చారు. 22వ వార్డులో జరిగిన కార్యక్రమంలో ప్రజలు అధికారులు, పాలకులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 30వ వార్డులో కౌన్సిలర్ ఆసీఫ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత ఆసీప్ వార్డు సభను ఉద్దేశించి మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా వార్డులో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఇందులో ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదన్నారు. ప్రతి ఆరు మాసాలకు ఒకసారి ప్రజాసమస్యల పరిష్కార వేదిక జన్మభూమి అంటూ కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులు తీసుకుంటున్నారని ఏ ఒక్క దరఖాస్తుకు సమాధానం లేదన్నారు. ఒకసారి దరఖాస్తు చేసుకోవడానికి ప్రజలలు రూ.40 నుంచి 50లు ఖర్చు పెట్టుకుంటున్నారని అయినా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జెఇ వెంకటస్వామి, వైస్ ఛైర్మన్ జెపికె రాములు ఎంత సముదాయించినా ఆందోళన విరమించలేదు. చివరకు వాగ్వివాదం, నిరసనల మధ్యనే కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమాలలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రంగనాయకులు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు ఆదిలక్ష్మమ్మ, షేక్ జరీనా, టిడిపి పట్టణాధ్యక్షులు తిమ్మయ్య, అమర్నాథ్, నజీర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



కౌన్సిలర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ లక్ష్మి

'నారాయణ' విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

నారాయణ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జిల్లా కేంద్రంలోని కోవూరు నగర్‌లో చోటుచేసుకుంది. నాలుగవ పట్టణ ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. రుద్రంపేటలో నివాసం ఉంటున్న రవీంద్ర, వెంకటేశ్వరమ్మల కుమారుడు జ్ఞానస్వరూప్ (14) నారాయణ ప్రయివేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. రోజులాగే పాఠశాలకు వెళ్ళి తిరిగి వచ్చేవాడు. అయితే మధ్యాహ్నం 12.30 సమయంలో భోజనం అనంతరం ఆ విద్యార్థి పాఠశాలకు వెళ్లాడు. పాఠశాలలో అరగంటసేపు ఉండి ఇంటికి చేరుకున్నాడు. ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు సమాచారం. పాఠశాల అధ్యాపకులు వేధింపులా ? లేక ఇతర కారణాలేవైనా ఉన్నాయా ? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ తరలించారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



జ్ఞాన స్వరూప్ (ఫైల్ ఫొటో)

బహిరంగ మల, మూత్ర విసర్జన దారులకు జరిమానా

ప్రజాశక్తి-తాడిపత్రి

జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలో 34వ వార్డులో బహిరంగ మలమూత్ర విసర్జన ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టినట్లు మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ నరసింహారెడ్డి తెలిపారు. అందులో భాగంగా స్థానిక ఇందిరానగర్, పోరాటకాలనీ ప్రాంతాల్లో మలమూత్ర విసర్జనకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులకు జరిమానా విధించినట్లు తెలిపారు.

మత్తు పదార్థాల విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి-గుత్తి

గుత్తి ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కాసేపల్లి టోల్‌ప్లాజా సమీపంలో మత్తు పదార్థాలను విక్రయిస్తున్న నిందితులను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఎక్సైజ్ సిఐ రాజశేఖర్‌గౌడ్ నిందితుల అరెస్టు వివరాలను తెలిపారు. టోల్‌ప్లాజా సమీపంలో ఉన్న దష్‌మేష్ పంజాబీ డాబా యజమాని అయిన గార్లదిన్నె మండలం కల్లూరు కి చెందిన హర్మిందర్ సింగ్ అలియాస్ దీపక్ అతని సోదరుడు గురుప్రీత్ సింగ్ కలిసి పంజాబ్ , హరియానా , మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు చెందిన లారీ డ్రైవర్ల కు 200 గ్రాముల గంజాయి పాకెట్ రూ.1000 చొప్పున విక్రయించేవారు. సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించి 2.540 కిలోల ఎన్‌డిపిఎస్ కి సంబంధించిన పాపి హస్క్ , పాపి హస్క్ పౌడర్ (మత్తు పదార్థాలు) స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు ప్రసాదరావు , పృథ్వీరాజ్ , కానిస్టేబుళ్లు పెన్నయ్య , చలం , శ్రీనివాసులు , క్రిష్టప్ప , ఈశ్వరయ్య , రాజగోపాల్ , కృష్ణవేణి , గంగాబాయి , శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.



నిందితుల అరెస్టు చూపుతున్న పోలీసులు

ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారిస్తాం

జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారిస్తామని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. గురువారం ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన రిసెప్షన్ కేంద్రాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వాహనాల సంఖ్య పెరిగిపోయి రోజురోజుకు ట్రాఫిక్ సమస్య ఎక్కువైందన్నారు. రోడ్లను వెడల్పు చేయటంలో మున్సిపల్ అధికారులతో చర్చిస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేసే విషయంపై ప్రయత్నిస్తామన్నారు. పట్టణంలో సీసీ కెమెరాలను ఎక్కువగా అమర్చే విధంగా చర్యలు చేపడుతామని తెలిపారు. సిబ్బంది కొరత ఉన్నందున ఉన్న సిబ్బందితోనే భద్రతా చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి శ్రీధర్‌రాబు, పట్టణ సిఐ రాజా, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ముగ్గురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఎంపిడిఒ కార్యలయం ఎదురుగా ఆటో ద్విచక్ర వాహనం ఢీ కొన్న ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గుత్తి నుంచి ఆర్ ఎస్ కు వెళ్తున్న ఆటో , కర్నూలు జిల్లా జొన్నగిరి నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం పరస్పరం ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న జొన్నగిరి కి చెందిన భాస్కర్ , రవి , ఆటో ప్రయాణికులైన పట్టణంలోని గౌతమపురి కాలనీకి చెందిన సుంకన్న , యాడికి మండలం రాయలచెరువు కు చెందిన కోటప్ప లకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన సుంకన్నను మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు,

బ్యాంకు వద్ద చోరీ

రూ.1.10 లక్షలు అపహరణ

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని సిండికేటు బ్యాంకు వద్ద గురువారం చోరీ జరిగింది. మండలంలోని బాచుపల్లి గ్రామానికి చెందిన పూజారి సురేష్ , ఆదిలక్ష్మి అనే దంపతులు వేరుశనగ కాయలను విక్రయించిన సొమ్ము బ్యాంకు ఖాతాలో పడింది. ఇంటి నిర్మాణం కోసం ఆ డబ్బును డ్రా చేయడానికి ఇరువురు బ్యాంకుకు వెళ్ళారు. అక్కడ రూ.1.10 లక్షలు డ్రా చేసుకొని బ్యాగ్‌లో డబ్బును పెట్టుకొని బ్యాంకు బయటకు వచ్చారు. నగదు ఉంచిన సంచిని తమ ద్విచక్ర వాహనంలోని బ్యాగ్‌లో పెట్టి బ్యాంక్ వద్దనున్న హోటల్ లో అల్పాహారం తీసుకున్నారు. అనంతరం స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. గాంధీచౌక్ వద్ద పండ్లు తీసుకోవడానికి ఆగి నగదు సంచిని చూసుకొగా అది కన్పించలేదు. తమ నగదు చోరీకి గురైయిందని తెలుసుకున్న దంపతులు పోలీసులను ఆశ్రయించారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని బేల్దార్ కాలనీకి చెందిన మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ఐ శ్రీనివాసులు వివరాల మేరకు.. కాలనీకి చెందిన నారాయణస్వామి భార్య లక్ష్మి (19) తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ ఉండేది. ఈ నొప్పిని భరించలేక గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. లక్ష్మికి వివాహం అయి ఐదు నెలలు అయింది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాడిపత్రిలో 30 యాక్టు అమలు

ప్రజాశక్తి-తాడిపత్రి

పట్టణంలో వరుసగా చోటుచేసుకుంటున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకుని నేటినుంచి 30వ తేదీవరకు పోలీసుల 30 యాక్ట్‌ను అమలు చేస్తున్నట్లు తాడిపత్రి ఇన్‌ఛార్జి డిఎస్‌పి మహబూబ్‌భాషా తెలిపారు. పట్టణంలో బుధవారం టిడిపి నాయకులు స్థానిక పట్టణ పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించటం, కొంతమంది టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేయటం తదితర సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు 30 యాక్ట్ అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీ, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాహనాల తనిఖీ


ప్రజాశక్తి-నార్పల

మండల పరిధిలోని గూగూడు గ్రామ సమీపంలో ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించని వారిపై అపరాధరుసుమును విధించారు. లైసెన్స్ లేకుండా ఎవరైనా వాహనాలను నడిపినా, ఆటోల్లో పరిమితికి మించి ఎక్కించుకున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ ప్రవీణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వాతావరణం


అనంతపురం	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఆది
గరిష్ఠం	44	40	44	40	42	35	39
కనిష్ఠం	37	37	38	32	36	30	31

కోడి గుడ్డు ధరలు




అనంతపురం	హిందూపురం	కదిరి
రూ.6.30	రూ.6.10	రూ.6.40
ధర్మవరం	కళ్యాణదుర్గం	పెనుకొండ
రూ.6.40	రూ.6.50	రూ.6.50

కోడి మాంసం ధరలు



రకం	హోల్‌సేల్	విత్ స్కిన్
బ్రాయిలర్	160.00	180.00

బులియన్ మార్కెట్



24 క్యారెట్లు (10గ్రా)	: 2,900 (గ్రాము)	: 29,000
22 క్యారెట్లు (10గ్రా)	: 2,840 (గ్రాము)	: 28,400
వెండి	: 44.00 (గ్రాము)	: 44,000

వైద్య సమాచారం

స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉదయం 8.00 గంటల నుండి 12.30 గంటల వరకు ఓపీ చీటీలను రోగులకు అందజేస్తారు.

జనరల్ మెడిసన్: డాక్టర్ వీరభద్రయ్య, డాక్టర్ భీమసేనాచారి, యాసర్ అరాఫత్, వెంకట హరీష్.

చిన్నపిల్లల విభాగం: డాక్టర్ రాంకిషోర్, డాక్టర్ పి.రాము, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ హేమలత.

చర్మ వ్యాధుల విభాగం: డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ శ్రీనివాసులు, బలరామిరెడ్డి, డాక్టర్ శ్రీదేవి.

మానసిక వ్యాధుల విభాగం : డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శారద.

జనరల్ సర్జరీ విభాగం: డాక్టర్ శివశంకర్ నాయక్, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ రమణబాయి, డాక్టర్ రాజశేఖర్.

ఆర్థో విభాగం : డాక్టర్ సతీష్, డాక్టర్ శివశంకర్ మూర్తి, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ ఆనంద బాబునాయక్.

ఇఎన్‌టి విభాగం : డాక్టర్ నవీద్, డాక్టర్ రాజేష్‌కుమార్, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ రాఘవేంద్ర.

కంటి విభాగం : డాక్టర్ భానుమూర్తి, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ పద్మావతి, డాక్టర్ ప్రసాద్.

గైనిక్ విభాగం : డాక్టర్ పద్మజ, డాక్టర్ మల్లికార్జున, డాక్టర్ సుచిత్ర, డాక్టర్ నిస్సార్ బేగం, డాక్టర్ ప్రసన్న భారతి.

దంత విభాగం : డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ జగన్‌మోహన్

శ్వాసకోశ విభాగం: డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ సౌజన్యలక్ష్మి.

రైతు బజారులో కూరగాయల ధరలు

(కిలో.. రూ..లలో) (నిన్నటి ధరలు)

టమోట	05	మునగ(కట్ట)	25
వంకాయ	20	ఆకుకూరలు (కట్ట)	04
బెండ	32	కంద	34
పచ్చిమిర్చి	24	బీట్రూట్	40
కాకర	40	కీరదోస	25
బీర	35	బీన్స్	45
క్యాలీఫ్లవర్	30	క్యాప్సికం	40
క్యాబేజీ	34	చింత	90
క్యారెట్	58	గుమ్మడి	20
దొండ	30	బూదిదగుమ్మడి	25
బంగాళాదుంప	20	ఉసిరి	35
ఉల్లి	40	గోంగూర (కట్ట)	4
గోరుచిక్కుళ్లు	25	చిలగడదుంప	14
దోస	20		
పెద్దసోర	18	నిమ్మ (నూటికి)	70
అరటి	5	బొప్పాయి	20
చిక్కుళ్లు	28	కొత్తిమీర	15
		పుదీనా	18
అల్లం	60	మామిడి	
వెల్లుల్లి	45		



అనంతపురం

శాంతి : జవాన్, **సుధ :** మళ్ళీరావా
గంగ : కుటుంబకథాచిత్రం, **గాయత్రి :** సీత
గౌరి : సప్తగిరి ఎల్ఎల్‌బి, **గౌతమి :** ఉందా.. లేదా..
త్రివేణి : బెన్, **తరంగిణి :** జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్ **తేజస్విని :** ప్రేమపందెం, **నీలిమ :** గరుడవేగ,
ఎస్‌వి సినిమాక్స్ : ఆక్సిజన్

ధర్మవరం

రంగా సినీ సెంట్రల్ : హలో, ఎమ్‌సిఎ, టైగర్, జవాన్
లక్ష్మీనారాయణ : సప్తగిరి ఎల్ఎల్‌బి
విజయలక్ష్మి : ఖాకీ , **లక్ష్మీచక్రవర్తి :** ఇంద్రసేన
వరలక్ష్మి : రంగీలా **సిద్ధార్థ :** జూలియట్ లవర్ఆఫ్ ఇడియట్

ముదిగుబ్బ

శివ : హలో, ఎంసిఎ

నగరంలో ముస్లిముల శాంతి ర్యాలీ



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిములు

ప్రజాశక్తి- అనంతపురం సిటీ

రాజమహేంద్రవరంలో మౌజన్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అనంతపురం నగరంలో ముస్లిములు గురువారం శాంతి ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ సప్తగిరి సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు సాగింది. నల్లజెండాలను చేతపట్టుకుని కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం అక్కడే రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి జగదీష్, నాయకులు జాఫర్, సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి పెద్దన్న, జమాఅతే ఇస్లామీ హింద్ జిల్లా నాయకులు యాసీర్ అహ్మద్, ఇతర ముస్లిం మతపెద్దలు, వైసిపి నాయకులు నదీమ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత ఘర్షణలు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందన్నారు. మసీదులో నిద్రిస్తున్న మౌజన్‌ను హత్య చేసిన నిందితున్ని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు పట్టుకున్న అనుమానిత నిందితుడు ఈ హత్య చేసి ఉండడని, ఈ కేసును పక్కదారి పట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ధర్నా చేపడుతున్న ముస్లిములు

అసలైన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టరుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఎం జిల్లా అధ్యక్షులు డి.హీజీపీరా, నగర అధ్యక్షులు ఇషాక్, జమాఅతే ఇస్లామీ హింద్ నాయకులు ఫారూక్, షాకీర్, నౌషాద్, ముస్లిం సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

భళారే... బళ్లారి రాఘవ

దాడి గురించి మాట్లాడారు. మితవాద శక్తులు పెచ్చరిల్లుతున్న నేపథ్యంలో వారిని కట్టడి చేయడానికి తమ గళాలను ఏ విధంగా ఎక్కు పెట్టాలన్న దానిపైనా సుదీర్ఘమైన చర్చలు సాగాయి. తదంతరంగా భవిష్యత్‌లో చేపట్టాల్సిన కర్తవ్యాలపైనా ఒక నిర్దిష్టమైన లక్ష్యాలను ఈ మహాసభ నిర్దేశించుకోవడం జరిగింది. ఈ మహాసభలు రాబోయే రోజుల్లో సాంస్కృతిక విస్తరణకు, ప్రజా కళలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎలాగన్న దానిపై నిర్ణయాలు చేసుకుని వెళ్లటం జరిగింది. మొత్తం మీద మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమాలు అనంతపురం నగరంలో ఒక ఉత్సాహపూరిత వాతావరణాన్ని సృష్టించాయని చెప్పవచ్చు.

ప్రజలను చైతన్య పరచాలి

దశకలంలో జన నాట్యమండల, ప్రజానాట్యమండలి తదితర పేర్లలో ప్రజా కళాకారులు ప్రజలను జాగృతం చేయడంలో చేసిన కృషి అభినందనీయమన్నారు. నాటి ఎమర్జెన్సీ నాటి కాలం కంటే దయనీయమైన పరిస్థితులు నేడు దేశంలో నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి సమయంలో ప్రజా కళాకారులు ప్రజల్లోకెళ్లి వారిని ఉత్తేజులను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఉద్దండం చంద్రశేఖర్, ప్రముఖ కవి ప్రేమ్‌చంద్, రిటైర్డు ప్రిన్సిపాల్ రమేష్ నారాయణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఒ.నల్లప్ప, ఐద్వా జిల్లా కార్యదర్శి సావిత్రి , ఉత్సవ కమిటీ సభ్యులు ఖాన్, ఎపి ప్రజానాట్యమండలి నాయకులు లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆఖరి రోజు ప్రదర్శనలు...

బళ్లారి రాఘవ ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. ఆఖరి రోజు చేపట్టిన ఉత్సవాలు అందరినీ ఆకట్టుకున్నాయి. నెల్లూరు జిల్లాకు చెందిన కళాకారులు ప్రభుత్వ పథకాల్లోని లోపాలను ఎత్తిచూపే నృత్యరూపం ఆకట్టుకుంది. వీటితోపాట కర్నూలు జిల్లా కళాకారులు 'ఏది నిజం' అనే వీధి నాటికను, నెల్లూరు జిల్లా కళాకారులు ఏ కూలం నీది నాటిక ఆలోచింపజేసే విధంగా సాగింది. అనంతపురం జిల్లా కళాకారులు చేపట్టిన చెక్కభజన, మరగాళ్ల, కోలాటం, ఉరుములు ప్రదర్శన ఆసక్తిగా తిలకించారు.



నడిరోడ్డుపై మూడు సింహాల టోపీ

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

ఓ పోలీసు నిర్లక్ష్యంలో స్థానిక టివిస్టేషన్ కూడలిలో పడిపోయిన మూడు సింహాల టోపీ వాహన చక్రాల క్రింద నలిగిపోయిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. భారతదేశ అధికారిక రాజముద్రగా ప్రపంచదేశాలలో మనదేశ ఔన్నత్యాన్ని చాటేది మూడు సింహాల గుర్తు. భారతజాతి యావత్తు ఈ చిహ్నం చూడగానే గర్వంగా తలెత్తుకుంటుంది. ఈ గుర్తును కొందరు ప్రత్యేక అధికారులు మాత్రమే ధరించే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది. ఈ గుర్తును ధరించే అధికారులలో పోలీసులు కూడా ఒకరు. గుంతకల్లులో ఓ పోలీసు నిర్లక్ష్యం కారణంగా పట్టణంలోని టివి స్టేషన్ కూడలివద్ద టోపీ పడిపోయింది. అది మూడు సింహాలు చిహ్నమున్న టోపి అని తెలియక కొందరు వాహన చోదకులు దానిపైనే వాహనాలు తొక్కించుకుంటు వెళ్తున్నారు. అటుగా వెళుతున్న ఓ కానిస్టేబుల్ దాన్ని గమనించి తీసుకు వెళ్లాడు. ఇప్పటికైనా పోలీసులు ఇటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - సోమందేపల్లి

మండల పరిధిలోని కొలింపల్లి గ్రామం వద్ద పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచనట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు దాడులు జరుపగా 10 మంది. పేకాట ఆడుతుండగా వారిని అదుపులోకి తీసుకుని రూ.43,040 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి -బుక్కపట్నం

మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త సత్యనారాయణ విషపు గుళికలు మింగి బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తుల వివరాల మేరకు... రెండు రోజుల క్రితం గ్రామంలో టిడిపి నాయకులపై వాట్సప్‌లో అసభ్య పదజాలాలతో దూషించాడనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో కొందరు ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. పోలీసులు తనను ఏమైనా చేస్తారన్న భయంతో సత్యనారాయణ బుధవారం గ్రామంలో జడ్పీ పాఠశాలలో విషపు గుళికలు మింగాడు. గుర్తించిన స్థానికులు చికిత్స నిమిత్తం అనంతపురంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెప్పారు.

మహిళపై రేషన్ డీలర్ దాడి

పెనుకొండ రూరల్ : మండల పరిధిలోని మునిమడుగు గ్రామానికి చెందిన ఓ మహిళపై రేషన్ దుకాణ దారుడు దాడిచేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది.ఎస్ఐ జనార్ధన్ తెలిపిన వివరాల మేరకు మునిమడుగు గ్రామానికి చెందిన మల్లికార్జున, భార్య ఎం.లక్ష్మీనరసమ్మ, వృత్తిరీత్యా టైలర్ పనిచేసుకుంటూ జీవిస్తోంది. గురువారం ఉదయం రేషన్ బియ్యం తెచ్చేందుకు దుకాణానికి వెళ్లింది. బియ్యం తూకం తక్కువగా ఉన్నాయని చెప్పడంతో నిర్వాహకుడు ఆమెపై దాడిచేసి గాయపర్చాడు. ఈ విషయంపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రమాదంలో గాయపడిన అయ్యప్ప భక్తురాలు మృతి

బత్తలపల్లి: మండల పరిధిలోని కొడేకండ్ల గ్రామ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అయ్యప్ప భక్తురాలు లీలావతి(55) కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్ఐ హరున్‌బాషా తెలిపారు. గుత్తి మండలం తొండపాడు గ్రామానికి చెందిన అయ్యప్ప మాల ధారులు ఇరుముడి ధరించి శబరిమలకు వెళ్తుండగా మండల పరిధిలో బొలేరో వాహనంను కారు ఢీకొన్న విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లీలావతి అనంతపురం ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించగా గురువారం తెల్లవారుజామున మృతి చెందింది.

అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తాం

ప్రజాశక్తి -రాప్తాడు

అర్హులు అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పారు. మండల పరిధిలోని బొమ్మేపర్తి గ్రామంలో సర్పంచు ఎర్రిస్వామి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగభూషణం, సిఎస్‌డిటి శారద మాట్లాడారు. అంగన్‌వాడీల ఆధ్వర్యంలో గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు. సంక్రాంతి చంద్రన్న కానుకలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కుళ్లాయప్ప, డీలర్ నాగరాజు, మండల టిడిపి కన్వీనర్ ఎర్రగుంట నారాయణస్వామి, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఇంద్రశేఖర్ మండల కార్యదర్శి మిడతల శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నంలో..

మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చింతకాయల రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ పథకాలను ఆయన వివరించారు. స్పెషలాఫీసర్ చంద్రశేఖర్‌రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పెదరాసు సుబ్రమణ్యం, ఎంపిడిఒ విజయలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ఈశ్వరయ్య, ఎంపిటిసి చెన్నమ్మ, ఎంఇఒ గోపాల్‌నాయక్, అధికారులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక ఎదుగుదలే లక్ష్యం : ఎంపిపి

ప్రజాశక్తి- బ్రహ్మసముద్రం

ప్రతి సంఘాల సంఘ సభ్యురాలు తమ ఆర్థిక, స్వయం ఉపాధి కల్పనే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని, అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని ఎంపిపి మంజుల, ఎపిఎం ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పిల్లలపల్లి గ్రామంలో అధికారులతో కలిసి చంద్రన్న పుపుకుంకుమ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ సంఘంలో ఉన్న ప్రతి మహిళా సభ్యురాలు ప్రభుత్వం అందించిన రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి పరుచుకోవాలని అన్నారు. తీసుకున్న రుణాలను బ్యాంకులకు సక్రమంగా చెల్లిస్తే కొత్త రుణాలు కూడా మరోసారి అందించేందుకు బ్యాంకర్లు ఆసక్తి చూపుతారన్నారు. ప్రభుత్వం దాదాపు రూ.16 వేల ఆర్థిక బడ్జెట్ లోటు ఉన్నా ఇచ్చిన హామీ నెరవేర్చడం ఒక చంద్రబాబునాయుడుకే సాధ్యమని అన్నారు. త్వరలో 3,4,5 విడతలకు సంబంధించిన రుణమాఫీ డబ్బులు కూడా మహిళా సంఘాల సభ్యులకు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాతమ్మ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి- గుత్తి

ఎన్‌టిఆర్ సర్కిల్‌లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాంధీచౌక్ నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గౌతమపురి కాలనీకి చెందిన వెంకటమ్మ , సుంకులమ్మ , ఆర్ఎస్ కు చెందిన హరి లు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అనాథాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

పట్టణంలోని నేసేపేటకు చెందిన దాసరి మునెప్ప జ్ఞాపకార్థం మనవడు దాసరి మురళీ మోహన్, నాగరాజు, చెన్నమ్మ, కుటుంబ సభ్యులు గురువారం గొట్లూరు అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. ఆశ్రమంలోనే వారు స్వయంగా భోజనం తయారు చేసి వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జింకా హరిబాబు, మహాలక్ష్మి, హేమలత పాల్గొన్నారు. దాతలకు ఆశ్రమ నిర్వాహకులు ప్రఫుల్లచంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు.

జన్మభూమిపై విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి- రామగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ జన్మభూమిపై మండలంలోని పేరూరు మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. 475 మంది విద్యార్థులు భారీ ర్యాలీతో చేపట్టారు. ప్రిన్సిపల్ సంగీతకుమారి, ఉపాధ్యాయులు వారితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూలే విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
కళ్యాణదుర్గం 5
శుక్రవారం 5 జనవరి 2018

నాగిరెడ్డిపల్లిలో తాగునీటి ఎద్దడి

ప్రజాశక్తి- బ్రహ్మసముద్రం

మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో గత నెల రోజులుగా తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. సుమారు రెండున్నర వేల మంది జనాభా ఉండగా, శ్రీరామిరెడ్డి, పంచాయతీ పథకాలకు చెందించి రెండు పథకాలు ఉన్నాయి. దాదాపు ఎనిమిది నెలల క్రితం స్థానిక సర్పంచు మారెక్క గ్రామంలో బోరు వేయించి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.1.80 లక్షలు ఖర్చు చేశారు. గతంలో పంచాయతీకి సంబంధించి రెండు నీటి పథకాల బోర్లు చెడిపోయాయి. అందులో నీటి మట్టం కూడా పూర్తిగా తగ్గిపోయింది. కొత్తగా నీటి పథకంతోనే గ్రామంలోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే నీరు అందేవి. మిగిలిన ప్రాంతాలలో శ్రీరామిరెడ్డి నీటి పథకం ద్వారా నీరు అందేవి. శ్రీరామిరెడ్డి నీటి పథకం నుంచి ఐదు రోజులకోసారి నీరు అందుతున్నాయి. ఇక పంచాయతీకి సంబంధించి కరెంట్ ఉన్న సమయంలో నీరు వస్తున్నా ఎత్తు ప్రాంతంలో ఉన్న వారికి చుక్కనీరు అందకుండా పోతోంది. ఈ రెండు పథకాలు ఉన్నా గ్రామంతటికి దాహార్తిని తీర్చలేక పోతున్నాయి. దీంతో ప్రజలు తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సమయాల్లో తాగునీటి కోసం కూలీ పనులు కూడా వదలి వ్యవసాయ బోరు బావుల వద్దకు విద్యుత్ ఉన్న సమయంలో మాత్రం నీటి కోసం ఎదురు చూడాల్సి దుస్థితి నెలకొంది. అయితే గ్రామ సమీపాల్లోని వ్యవసాయ తోటల్లో గల బోర్లలో కూడా నీటి మట్టం తగ్గిపోవడంతో కొందరు రైతులు నీటిని వదలడం లేదని, మరికొందరు ఏకంగా బోరుకు డ్రిప్‌ను ఏర్పాటు చేశారని, రోజురోజుకు నీటి సమస్య మరింత జఠిలంగా మారిందని రాము, సిద్ధప్ప, జోగయ్య, చెన్నప్ప, అర్జున్, బసవరాజు, మారుతి, హంపమ్మ, మారెక్క, నుంకమ్మ తదితరులు వాపోతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై గ్రామ సర్పంచు మారెక్కను ప్రజాశక్తి వివరణ కోరగా గ్రామంలో నీటి సమస్య తీర్చేందుకు సొంత నిధులతో బోరు వేయించానని, వారం రోజుల క్రితం రూ.లక్ష మాత్రమే మంజూరు చేశారని తెలిపారు. మిగిలిన రూ.80వేలు రావాల్సి ఉందన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరిచేందుకు అధికారులతో చర్చిస్తానని తెలిపారు.



నీటి కొళాయి వద్ద వరుసలో ఉంచిన బిందెలు



రెండు గ్రామాల్లో 104 వైద్య సేవలు

ప్రజాశక్తి- బ్రహ్మసముద్రం

మండల పరిధిలోని ఎరడికెర, పడమటి కోడిపల్లి గ్రామాలలో చంద్రన్న సంచార వైద్య చికిత్సను అందించినట్లు 104 సిబ్బంది ఫార్మసిస్టు నారాయణస్వామి తెలిపారు. సుమారు 90 మందికి వైద్య చికిత్సలు నిర్వహించి, వారికి వ్యాధుల పట్ల అవగాహన కల్పించామన్నారు. ఇందులో ఆరు మందిని కళ్యాణదుర్గం క్లస్టర్ హెల్త్‌సెంటర్‌కు రెఫర్ చేసినట్లు ఆయన తెలియజేశారు. స్టాఫ్‌నర్సు పుష్పావతి, ల్యాబ్‌టెక్నీషియన్ మంజునాథ్, వాహన హెల్పెట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

స్పందించండి... నిరుపేదలకు అండగా నిలవండి..

ఆర్‌డిటి ఎటిఎల్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- బ్రహ్మసముద్రం

సమాజంలో ప్రతి ఒక్కరూ కాస్త స్పందిస్తే వేల కోట్ల అభాగ్యులైన నిరుపేదలకు పిడికెడు అన్నం దొరుకుతుందని, అందుకే కాస్త స్పందించి నిరుపేదలకు అండగా నిలవాలని శెట్టూరు ఆర్డీటీ ఎటిఎల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బ్రహ్మసముద్రం, వేపులపర్తి గ్రామాలలో స్పందించి... సహాయం అందించు కార్యక్రమం గురించి కోఆర్డినేటర్ నారాయణస్వామితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చాలా మంది నిరుద్యోగులు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరినీ కలిసి ఈ కార్యక్రమం గురించి తెలియజేశారు. ఆర్డీటీ సంస్థల చేపడుతున్న ఇండియా ఫర్ ఇండియా ఎంతో దినదిన అభివృద్ధి చెందుతోందని, అందులో ఒక భాగమే స్పందించు... సహాయం అందించు కార్యక్రమం వేలాది మందికి స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ఎంతో దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న అభాగ్యులకు వారికి పిండికెడు అన్నం పెట్టేందుకే ఈ కార్యక్రమం అన్నారు.

సమస్యలు పరిష్కరించండి సారూ...



అధికారులను నిలదీస్తున్న కమిటీ చైర్మన్ భీమప్ప

ప్రజాశక్తి- కణేకల్లు

మండల పరిధిలోని పూలచర్ల గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో తాగునీటి వసతి లేక విద్యార్థులు ఆయా ఇళ్లల్లో నుంచి మంచినీటి బాటిళ్లను తీసుకురావాల్సిన పరిస్థితి వాటిల్లిందని, ఇప్పటి వరకు తాగునీటి వసతిని పట్టించుకున్న పాపాన పోలేదని స్కూల్ కమిటీ చైర్మన్ భీమప్ప అధికారుల వద్ద మొరపెట్టుకున్నారు. గురువారం పూలచర్ల గ్రామ పంచాయతీ కార్యక్రమం వద్ద ఐదో విడత జన్మభూమి కార్యక్రమం తహశీల్దార్ వాణిశ్రీ అధ్యక్షతన జరిగింది. పూలచర్ల గ్రామంలోని పాఠశాలలో తాగునీటి వసతి కల్పించాలని, అలాగే ఎస్సీ కాలనీలో తాగునీటి పైప్‌లైన్లను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులను కోరారు. అలాగే పుల్లంపల్లిలో సిసిరోడ్లు, విద్యుత్ సౌకర్యం, మంచినీటి వసతిని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థకు చేరుకున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పున:నిర్మించాలని నివేదించారు. అర్హులైన పింఛన్‌దారులను తొలగించారని, ఎన్నోమార్లు అర్హులైన వృద్ధులు మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకున్నా ఇంత వరకు పింఛన్ మంజూరు చేయలేదని పుల్లంపల్లి మాజీ ఉప సర్పంచు వనితమ్మ చెప్పుకొచ్చారు. గోపులాపురంలో ఎంపిడిఒ షేక్‌రెహినాబేగం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పాత పింఛన్ల పంపిణీ, పలు కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో వెలుగు ఎపిఎం సర్దానప్ప, ఎపిఒ దేవరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ శివకృష్ణారెడ్డి, ఆర్అండ్‌బి జెఇ శివరుద్ర, సిడిపిఒ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న రామ్మోహన్‌చౌదరి

అభివృద్ధే తెలుగుదేశం ప్రధాన లక్ష్యం

జడ్పీటీసీ రామ్మోహన్‌చౌదరి

ప్రజాశక్తి- కంబదూరు

అభివృద్ధే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని జడ్పీటీసీ రామ్మోహన్‌చౌదరి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని రాళ్లఅనంతపురం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎంపిపి గోవిందచౌదరి, దండా వెంకటేశులు, లక్ష్మీనారాయణలతో కలిసి మాట్లాడుతూ కంబదూరు మండలాన్ని తెలుగుదేశం ప్రభుత్వం రూర్బన్ పథకం కింద ఎంపిక చేసి కనీస సౌకర్యాలు ఉన్న మండలంగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రత్యేక నిధులను కేటాయించిందన్నారు. ఈ నిధులతో ప్రతి గ్రామంలోను సిసిరోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం లాంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలపై చర్చించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపిపి తలారి ఎర్రిస్వామి, మండల కన్వీనర్ శివన్న, మార్కెట్‌యార్డు డైరెక్టర్ సురేంద్ర, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- కళ్యాణదుర్గం రూరల్

వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషాశ్రీచరణ్ ఆధ్వర్యంలో గురువారం ఆమె స్వగృహంలో ప్రజాశక్తి క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశక్తి దినపత్రిక నడుస్తోందని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని ప్రజలకు వార్తల రూపంలో అందించడంలో ముందుంటుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కూడా ప్రజాశక్తి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుమల వెంకటేశులు, గోపారం శ్రీనివాసులు, నరేంద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : టిడిపి

ప్రజాశక్తి- బెళుగుప్ప

నిరుపేదలకు నిరంతరం ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ఆదుకున్నది టిడిపి ప్రభుత్వమేనని టిడిపి రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరనాయుడు, జడ్పీ వైస్ చైర్మన్ సుభాషిణమ్మలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తగ్గుపర్తి, ఎర్రగుడి గ్రామాల సర్పంచులు వెంకటలక్ష్మి, అనితల అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నా కూడా పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అలాగే వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పింఛన్లు కూడా పంపిణీ చేసి రైతులకు రుణమాఫీ, డ్వాక్రా సంఘాల రుణామల మాఫీ అందించడం జరిగింది. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను అర్హులైన వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటాచలపతి, ఎంపిడిఒ సుధామణి, ఆర్ఐలు భాగ్యమ్మ, జగన్నాథ్, నాయకులు రాధాకృష్ణ, వెంకటనాయుడు, పెద్దతిప్పయ్య, ప్రవీణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు అంగడి ఎర్రిస్వామి, నరిగన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆరేళ్లల్లో రాయదుర్గం సమగ్రాభివృద్ధి

మంత్రి కాలవ శ్రీనివాసులు



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న మంత్రి కాలవ

ప్రజాశక్తి- రాయదుర్గం

వచ్చే ఆరేళ్లలో రాయదుర్గం నియోజకవర్గం సమగ్రాభివృద్ధి చెంది ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు చెప్పారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని 10వ ఎన్నికల వార్డులోని చౌడమ్మగుడి సమీపంలో ఏర్పాటు చేసిన వార్డు సభలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయదుర్గానికి మంచి భవిష్యత్తు ఉందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారన్నారు. ఎవరు ఊహించని విధంగా రాయదుర్గం సమగ్రాభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ప్రజలు ఇతరులపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించాలని చేతి నిండా పనితో బాగా పంటలు పండి అభివృద్ధి చెందిన ప్రాంతంగా రాయదుర్గం మారుతుందన్నారు. వందల కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. జాతీయ రహదారిని రాయదుర్గం పట్టణంతో అనుసంధానించడం ద్వారా రాయదుర్గం గార్మెంట్ రంగంలోను ఇతర రంగాలలో గణనీయంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా రాయదుర్గం పట్టణాభివృద్ధికి రూ.20 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. ప్రజలు ఎవరో పని చేస్తున్నారో గుర్తించి వారికి అండగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతో పాటు సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పదో వార్డు సభ్యురాలు లావణ్య అధ్యక్షత వహించగా, మాజీ ఎమ్మెల్సీ మెట్టుగోవిందరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశులు, మాజీ వైస్ చైర్మన్ మహబూబ్‌బాషా, వార్డు సభ్యులు టంకశాల హనుమంతు, పురుషోత్తం, ఎం.నాగరాజు, మున్సిపల్ కమీషనర్ కృష్ణ, టిడిపి పట్టణాధ్యక్షుడు నాగరాజు, ట్రాన్స్‌కో ఎడిఇ బలసింహారావు, డిప్యూటీ తహశీల్దార్ బాలకిషన్, టిపిఒ నారాయణరెడ్డి, ఇంకా అనేక మంది నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయబడింది.

వ్యక్తిగత మరుగుదొడ్లపై విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి- రాయదుర్గం

రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం పట్టణ వీధుల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల ఆవస్యకతపై ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి టవర్‌క్లాక్ మీదుగా వినాయకకూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు, ట్రాఫిక్ ఎస్ఐ హైదర్‌వలీ, విద్యార్థినులు పాల్గొన్నారు.మరుగుదొడ్ల ఆవస్యకతను, పరిసరాల పరిశుభ్రతను, ఆరోగ్య ప్రాముఖ్యాన్ని ఈ సందర్భంగా గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ తిరుమలేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామలింగప్ప, లక్ష్మీనారాయణ, స్వర్ణలత, జనార్ధన్, గురుమూర్తి, వెంకటస్వామి, శివశంకర్‌నాయుడు, వెంకటేశులు, రవీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం, నాటికలు నిర్వహించారు. బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
శుక్రవారం 5 జనవరి 2018

జావాబు లేదాయే..!



◆ ప్రశ్నార్థకంగా ఫార్మ్ డి విద్యార్థుల భవిష్యత్తు

◆ బాబు వచ్చినా... జాబు లేదాయే..

◆ కొలువు కోసం కోటి ఆశలతో ఎదురుచూపు

◆ డిగ్రీలతో రోడ్డున పడ్డ నిరుద్యోగులు

చదివిన చదువుకు ఉద్యోగ భరోసా లేదు..! ఆరు సంవత్సరాలు కష్టపడి చదివి.. రూ.10లక్షలు వెచ్చించి నిరుద్యోగాన్ని భరించాల్సిన దుస్థితి డాక్టర్ ఆఫ్ ఫార్మసీ (ఫార్మ్‌డి) విద్యార్థుల వంతైంది. తమ భవిష్యత్తు ఏమిటని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు ఏ విధంగా మొహం చూపించాలో తెలియటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ చదువు చదివినా ఫలానా ఉద్యోగం చేయొచ్చు అనే భరోసా ఉంటుంది... కానీ ఫార్మ్-డి విద్య చదివిన విద్యార్థులకు తగిన ఉద్యోగ రిక్రూట్‌మెంట్ సౌకర్యం లేకపోవడం సమస్యగా మారుతోంది. బాబు వస్తే జాబు వస్తుందని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనిపై ఏ విధమైన స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం. తమ సమస్యలను పరిష్కరించాలని డాక్టర్ ఆఫ్ ఫార్మసీ (ఫార్మ్‌డి) విద్యార్థులు వారం రోజులుగా కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేపడుతున్నారు. తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు తమ భవిష్యత్తు ఏమవుతుందోనని రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది.

ప్రజాశక్తి- అనంతపురం టౌన్



కలెక్టరేట్ ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న ఫార్మ్ డి విద్యార్థులు

విద్యార్థుల డిమాండ్లు...

- .క్లినికల్ ఫార్మసిస్ట్ కేడర్‌ని తీసుకొచ్చి ప్రతి 50 పడకల ఆస్పత్రికి ఒక క్లినికల్ ఫార్మసిస్ట్‌ను నియమించాలి.
- క్లినికల్ రీసెర్చ్ సెంటర్‌లలో ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్‌గా డాక్టరు ఆఫ్ ఫార్మసీ వారిని నియమించాలి.
- గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు అనుమతి ఇవ్వాలి.
- ప్రనతి ఆస్పత్రిలో పేషెంట్లు కౌన్సెలింగ్ సెంటరును ఏర్పాటు చేయాలి.
- జిల్లాకు ఒక డ్రగ్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి.
- సెక్షన్ 42 ఫార్మసీ యాక్ట్‌ను రాష్ట్రంలో కఠినంగా అమలు జరపాలి.



డాక్టర్ ఆఫ్ ఫార్మసీ (ఫార్మ్ డి) అనే కోర్సును 2008వ సంవత్సరం భారత ప్రభుత్వం ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ దేశంలోకి ప్రవేశపెట్టింది. పదోతరగతి ఉత్తీర్ణత పొందిన వారు ఈ కోర్సులో చేరవచ్చు. ఈ కోర్సు ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఆరోగ్యకరమైన వైద్య సేవలను అందించటం. దేశవ్యాప్తంగా ఈ కోర్సును అందిస్తున్న కాలేజీలు 217 వరకు ఉన్నాయి. మన రాష్ట్రంలో మాత్రం 59 పైనే ఉన్నాయి. దీనిబట్టి చూస్తే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ కాలేజీల సంఖ్య ఎక్కువగా ఉంది. ఇక అనంతపురం నగరంలో రెండు కాలేజీలు ఉన్నాయి. ఈ కాలేజీలో ప్రతి బ్యాచ్‌కు 30 మంది విద్యార్థులు ఉంటారు. ఇలా 2017 వరకు అంటే ఇప్పటి వరకు 120 మంది ఆరు సంవత్సరాల కోర్సును పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఆరు సంవత్సరాల కోర్సు చేయడానికి కాలేజీ ఫీజు, పుస్తకాలు, హాస్టల్, ఇతర ఖర్చులన్నింటినీ కలిపి 9 నుంచి 11 లక్షల రూపాయల వరకు ఖర్చవుతోంది. అంటే ప్రతి సంవత్సరం లక్షన్నర రూపాయల పైనే ఖర్చవుతుంది. కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుద్దామని అనుకున్న విద్యార్థులకు ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిరాశనే ఎదురవుతోంది. ఇప్పటికి నాలుగు బ్యాచ్‌ల విద్యార్థులు బయటకు వచ్చారు. అయినప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి ఉపాధి మార్గాలు చూపలేదు. గడిచిన నాలుగు సంవత్సరాల నుంచి అనేకమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.



ఉద్యోగాల కోసం రిలేదీక్షలు చేస్తున్న విద్యార్థులు

ఈ కోర్సు పూర్తి చేసుకున్న వారు ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైద్యులు సూచించే ఇంజక్షన్లు, మాత్రలపై బాధితులకు అవగాహన కల్పిస్తారు. వాటిని ఉపయోగించడం ద్వారా ఎదురయ్యే సమస్యలు, నివారణ శాతం వివరిస్తారు. వ్యాధికి మందును తయారు చేయడం.. దానిని వెయ్యిమందికి ఉపయోగించిన అనంతరం బహిరంగ మార్కెట్లోకి విడుదల చేయడం వంటివి చేస్తారు. వాటి ఉపయోగం గురించి సంబంధిత తయారీ కేంద్రం ప్రతినిధులు నేరుగా డాక్టర్లకు వివరిస్తారు.

ప్రభుత్వం కళ్లు తెరవాలి...



రెండు సంవత్సరాల కింద డాక్టరు ఆఫ్ ఫార్మసీ సమస్యను పరిష్కరించాలని ఎపి రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు పూనం మాల కొండయ్యకు వినతిపత్రం సమర్పించాం. వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. జిల్లా కలెక్టరేట్ ఎదుట నాలుగు రోజులుగా దీక్షలు చేపట్టి తమ సమస్యను విన్నవిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. తమను గుర్తించి కొలువులు భర్తీ చేయాలి. తమకు ఉపాధి కల్పించాలి. లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తాం.

లక్ష్మీకాంత్
అసోసియేషన్ ఫర్ డాక్టరు ఆఫ్ ఫార్మసీ రాష్ట్ర అధ్యక్షులు

వ్యవసాయం కష్టమని...



మాది పేద కుటుంబం. మా అమ్మనాన్నా వ్యవసాయ పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నారు. వ్యవ సాయంతో బతకటం కష్టమని... మంచి చదువుతో ప్రభుత్వ కొలువు వస్తుందని ఆశించారు. దీంతో వ్యయ ప్రాయాసాలకోర్చి ఫార్మ్ డి కోర్సును చదివించారు. ఆరు సంవత్సరాల పాటు ఈ కోర్సును పూర్తిచేయాడనికి మా అమ్మనాన్న చాలా కష్టపడ్డారు. పది లక్ష రూపాయలపైనే ఖర్చుపెట్టారు. చదువుకుని, పట్టాచేతిపట్టుకుని బయటకొస్తే ఎక్కడా ఉపాధి లభించటం లేదు. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చలేక, ఉద్యోగం దొరకక మానసికంగా కృంగిపోవాల్సి వస్తుంది.

మహేష్, అనంతపురం

చిరువ్యాపారంతో



ప్రయివేటు విద్యాసంస్థలో ఫార్మ్‌డీ విద్యనభ్యసిస్తున్నాను. 2019నాటికి కోర్సు పూర్తిచేసి పట్టాపొందాల్సి ఉంది. ఇప్పటికే నాలుగు సంవత్సరాల విద్యను పూర్తిచేశాను. ఇంక రెండు సంవత్సరాలు చదవాలి. అప్పుడే నేను మా అమ్మనాన్నల ఆశలకు ఊపిరి పోయాల్సి ఉంటుంది. ఇద్దరు కష్టపడి చిరువ్యాపారం చేస్తూ నన్ను చదివిస్తున్నారు. ఈ కోర్సును పూర్తిచేస్తే ఉద్యోగం ఖాయమని చెబితే ఆశపడి చదివించారు. ఇప్పుడు మా కంటే సీనియర్లు చాలా మంది ఉపాధిలేక అవస్థలు పడుతున్నారు. నేను బయటకు వచ్చే సమయానికి నాతో పాటుగా వేలమంది నిరుద్యోగులు మారే ప్రమాదముంది.

అబ్రార్, అనంతపురం

ఉద్యోగాలను భర్తీచేయాలి



ప్రతి ఆరోగ్యకేంద్రంలో క్లినికల్ ఫార్మసిస్ట్ ఉండాలి. ఉత్తర భారతదేశంలో మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాలు ఈ తరహా ఉద్యోగాలు భర్తీ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫార్మ్‌డి పూర్తిచేసినవారు నిరుద్యోగులుగా మిగులుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీలను భర్తీచేస్తే మాకు నిరుద్యోగ సమస్యలు ఉండవు. దీంతో పాటే పేదలకు నాణ్యమైన ఆరోగ్యసేవలందించే అవకాశాలు ఉన్నాయి.

జగదీష్,
అసోషియేషన్ ఫర్ డాక్టర్ ఆఫ్ ఫార్మసీ రాష్ట్ర నాయకులు



ముగిసిన కళా ఉత్సవం



గేయాలను ఆలపిస్తున్న కళాకారులు



ప్రదర్శనలను తిలకిస్తున్న ప్రముఖులు, ప్రజలు

బళ్లారి రాఘవ ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. ఆఖరి రోజు చేపట్టిన ఉత్సవాలు అందరినీ ఆకట్టుకున్నాయి. నెల్లూరు జిల్లాకు చెందిన కళాకారులు ప్రభుత్వ పథకాల్లోని లోపాలను ఎత్తిచూసే నృత్యరూపం ఆకట్టుకుంది. వీటితోపాట కర్నూలు జిల్లా కళాకారులు ‘ఏది నిజం’ అనే వీధి నాటికను, నెల్లూరు జిల్లా కళాకారులు ఏ కూలం నీది నాటిక ఆలోచింపజేసే విధంగా సాగింది. అనంతపురం జిల్లా కళాకారులు చేపట్టిన చెక్కభజన, మరగాళ్ళు, కోలాటం, ఉరములు ప్రదర్శన ఆసక్తిగా తిలకించారు.

ప్రజాశక్తి-అనంతపురం సిటీ



కీలుగుర్రాల ప్రదర్శన



ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రజాసంఘాల నాయకులు



అదరగొట్టిని అల్లూరి ప్రదర్శన



ప్రజలనుచైతన్యం చేసేలా నాటిక



మహిళల శక్తిని కీర్తిస్తూ చిన్నారి ప్రదర్శన



గోపికమ్మల వేషధారణలో చిన్నారులు





తమ్మారెడ్డి భరద్వాజను సత్కరిస్తున్న కళాకారులు

అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

జన్మభూమిలో ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

పార్టీలకు అతీతంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేస్తామని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తెలిపారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించారు. ముందుగా ధర్మవరం పట్టణంలోని 11, 12, 13, 14, 15 వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమిలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. రైతు, చేనేత, డ్వాక్రా రుణమాఫీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. ప్యాదిండి నుంచి నాగలూరు వరకు నాలుగు వరుసల రహదారి పనులు త్వరలో పూర్తవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో15వ వార్డు కౌన్సిలర్ అత్తార్ నజియా జిలాన్, స్పెషలాఫీసర్ పీడీ వెంకటేశ్వర్లు, కమిషనర్ గుర్రంరవి, మున్సిపల్ ఛైర్మన్ బీరే గోపాలకృష్ణ, వైస్ ఛైర్మన్ గవ్వల బాబు, మార్కెట్ యార్డు ఛైర్మన్ కమతం కాటమయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు చిప్పల మల్లికార్జునతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిగుబ్బలో..

మండల పరిధిలోని జొన్నలగట్టపల్లిలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారాల రిజర్వాయర్ నుంచి మండలంలోని ప్రతి చెరువుకు నీరు అందిస్తామని చెప్పారు. కాలువల అనుసంధానం చేసేందుకు, నిర్మాణాలకు రూ.25 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. రైతుల కళ్లలో ఆనందం చూడాలన్నదే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలానాయక్, నియోజకవర్గ స్పెషలాఫీసర్ వెంకటేశులు, తహశీల్దార్ మాధవరెడ్డి, ఎంపిడిఒ మల్లికార్జున, టిడిపి మండల కన్వీనర్లు నారాయణస్వామి, దేవేంద్ర రెడ్డి, అశ్వర్థరెడ్డి, రమేశ్‌బాబు, లింగానాయుడు, కోట్ల రమణ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రిలో..

మండల పరిధిలోని మర్రిమేకలపల్లి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే గోనుగుంట్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చెరువులన్నింటికీ పిఎబిఆర్ కుడికాలువ ద్వారా నీటితో నింపేందుకు కృషి చేస్తామన్నారు. అందుకు సంబంధించి ఇప్పటికే పనులు ప్రారంభం అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శివసత్యనారాయణ, ఎంపిడిఒ దివాకర్, డిప్యూటీ తహశీల్దార్ కరుణాకర్, మండల ఎంపిపి చిన్నిగారి వెంకటమ్మ, వైస్ ఎంపిపి కొడెదల రాజశేఖర్, మండల కన్వీనర్ కొడెదల సాయి వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, జనార్దన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.


ముదిగుబ్బలో జరిగిన జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బత్తలపల్లిలో..

మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామంలో సర్పంచి చంద్రశేఖర్‌నాయుడు అధ్యక్షతన జన్మభూమి గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనునిత్యం పాటుబడుతున్నారని చెప్పారు. పిఎబిఆర్ ద్వారా మండలంలోని చెరువులకు నీరు సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ వెంకటేశం, ఆర్డీవో బాలానాయక్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస గుప్తా, తహశీల్దార్ సురేశ్‌బాబు, ఎంపిడిఒ ప్రభాకర్‌గౌడ్, ఐకెపి ఏరియా కోఆర్డినేటర్ ఈశ్వరయ్యతో పాటు మండల స్థాయి అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి -రాప్తాడు

మండల పరిధిలోని బుక్కచర్ల గ్రామంలో డాక్టర్ షమీంతాజ్ ఆధ్వర్యంలో గర్భవతులకు గు రువారం వైద్యపరీక్షలు నిర్వహించారు. గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్య నియమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భారతి, స్టాఫ్ నర్సు విశాలాక్షి, ఆరోగ్య మిత్ర భారతి, ఎపిఎంఒ చంద్రబాబు, ఎఎన్ఎం జ్యోతి, మగ్దమీన, ఆశా నాగవేణి, మహిళలు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందిస్తున్నాం

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక బిఎస్ఆర్ బాలికల, కొత్తపేట బాలికల పాఠశాలల్లో ఆయన పర్యటించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన తర్వాత విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లోనే చేరాలన్నారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన వసతి కూడా ఉంటుందన్నారు.

బిసి సంఘం పట్టణ నూతన కమిటీ ఎంపిక

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రమేశ్‌గౌడ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెస్త శివ, రాములు ఆధ్వర్యంలో గురువారం పట్టణ కమిటీలను ఎంపిక చేశారు. పట్టణ అధ్యక్షులుగా సి.లోకేశ్, ప్రధాన కార్యదర్శిగా ఏటూరి హరి, పట్టణ యువత అధ్యక్షులుగా చింతా మంజునాథ్, ప్రధాన కార్యదర్శిగా కాశిగారి రాజులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చలపతి, క్రిష్టయ్య, బడన్నపల్లి మురళీ, ఓబిలేసు, చెన్నరాయుడు, మున్ని, సాయి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు చేయూత

ప్రజాశక్తి -రామగిరి

మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నీటి నిల్వ కోసం విశ్వభారతి ఫెడరేషన్ ద్వారా 25 లీటర్ల వాటర్ క్యాన్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రిటైర్డు చీఫ్ సెక్రటరీ కెఆర్.పరమహంస మాట్లాడుతూ మండలంలోని 52 అంగన్‌వాడీ కేంద్రాలకు క్యాన్లను అందజేస్తామన్నారు. త్వరలో కుర్చీలు, బొమ్మలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పరంధామ యాదవ్, సర్పంచు శ్రీనివాస్ గౌడ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నీలావతి పాల్గొన్నారు.

మాజీ విఎఒ మృతి

ప్రజాశక్తి -ముదిగుబ్బ

మండల పరిధిలోని మల్లేపల్లి పంచాయతీకి చెందిన మాజీ విఎఒ సాంబశివారెడ్డి (80) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. పదవీ విరమణ పొందిన తర్వాత ఈయన జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లో నివాసముండేవారు. మల్లేపల్లి గ్రామానికి చాలా కాలం పాటు ఆయన విఎఒగా పనిచేశారు. దహన సంస్కారాల నిమిత్తం గ్రామానికి తీసుకొచ్చిన సాంబశివారెడ్డి మృతదేహం వద్ద గ్రామస్తులు పెద్ద సంఖ్యలో నివాళి అర్పించారు.

పంటకోత ప్రయోగాలు

ప్రజాశక్తి -రాప్తాడు

మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారులు పంటకోత ప్రయోగాలను గురువారం నిర్వహించారు. ఎఇఒ భాగ్యశ్రీ ఆధ్వర్యంలో రైతు పుష్పావతి, కోసనప్ప వ్యవసాయ పొలాలలో వరికోత పంట ప్రయోగాలను చేశారు. ఈ సందర్భంగా అధికారులు పంట సాగు, కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీహర్ష, శ్రీరాములు, విఆర్ఒ నాగేంద్ర బాబు, రైతులు పాల్గొన్నారు.

త్రిలింగేశ్వర ఆలయానికి ట్యాంకు వితరణ

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

ధర్మవరం పట్టణంలోని 9వ వార్డులో ఉన్న త్రిలింగేశ్వర ఆలయానికి వంకదారి సుజాతమ్మ జ్ఞాపకార్థం భర్త రామచంద్ర గుప్తా, యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ట్యాంకును వితరణ చేశారు. ఈ సందర్భంగా దాత రామచంద్ర మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలలు, దేవాలయాలకు మొత్తం 50 ట్యాంకులను వితరణగా అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు బండ్లపల్లి రంగనాథం, సభ్యులు వైకె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

హాస్టల్ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం సైకిల్ ర్యాలీ చేపట్టారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి అనేక మంది విద్యార్థులు పట్టణాలకు వచ్చి హాస్టళ్లలో ఉంటూ చదువుతున్నారన్నారు. వీరికి సరైన సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం, అధికారులు విఫలం అయ్యారన్నారు. 2011లో మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచారని, ఆ తర్వాత ఇంత వరకు పెంచలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ నారాయణమూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నిరంజన్, ఉపాధ్యక్షులు దాము, సహాయ కార్యదర్శి వెంకటేశ్ నాయక్, నాయకులు దుర్గ, విజయ్, వినయ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

జన్మభూమిలో ఆగని నిరసనలు



మాట్లాడుతున్న పీడీ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి -రాప్తాడు

మండలంలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాల్లో నిరసనల పరంపర కొనసాగు తోంది. మండల పరిధిలోని బుక్కచర్ల గ్రామంలో సర్పంచు గంగులకుంట మధు సూదనరెడ్డి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎపిఎంఐపి పీడీ వెంకటేశ్వర్లు హాజరై గ్రామంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని చెబుతుండగా గ్రామస్తులు అడ్డు తగిలారు. మూడు సంవత్సరాల నుంచి పింఛన్లకు దరఖాస్తులు ఇస్తున్నా మంజూరు కావడం లేదని పలువురు వితంతువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిడిఒ జల్లా శ్రీనివాసులు అర్జీలను తీసుకుంటున్నారు తప్పా వాటికి పరిష్కారం చూపడం లేదన్నారు. మరుగుదొడ్డు బిల్లుల చెల్లింపులోనూ జాప్యం జరుగుతోందన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు మాటలకే అధికారులు వత్తాసు పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జల్లా శ్రీనివాసులు, స్పెషలాఫీసర్ గురుమూర్తి, హౌసింగ్ ఎఇ వెంకటేశ్వర్లు, ఎపిఒ వెలుగు గోపాల్, ఎపిఎం చెన్నకేశవులు, వీఆర్ఓ నాగేంద్ర ప్రసాద్, డీలర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి -ముదిగుబ్బ

మండలంలోని తప్పెటవారిపల్లి గ్రామంలో జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం చేపట్టారు. జన్మభూమి కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమాచారితో పాటు పది మంది గర్భిణులు, అంగన్‌వాడీ వర్కర్లు, ఎంపిఇఒ హరిత, అంగన్ సూపర్‌వైజర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

పట్టించుకోకుంటే ప్రమాదమే..

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

ధర్మవరం పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చక పోతే ప్రమాదాలు చోటు చేసుకుంటాయని ఎపి రైతు సంఘం నాయకులు జంగాలపల్లి పెద్దన్న తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ట్రాన్స్ ఫార్మర్లను జనావా సాలకు దూరంగా ఉంచాలన్నారు. వీటిలో ఎక్కువగా వోల్టేజీ ఉన్నందున అటుగా వెళ్లే వారికి షాక్ కొట్టే అవకాశం ఉంటుంద న్నారు. గతంలో ఎస్టీఆర్ సర్కిల్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు సరిగ్గా లేక పేలడంతో ఇద్దరు మృతి చెందారన్నారు. ఈ ఘటనలో చాలా మంది గాయపడ్డారని చెప్పారు. చాలా ప్రాంతాల్లో ఇలాంటి ట్రాన్స్‌ఫార్మర్లు నేటికీ దర్శనం ఇస్తున్నాయని చెప్పారు. పట్టణంలోని పోలీసు స్టేషన్ పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందన్నారు. అనేక వార్డుల్లో ఈ పరిస్థితి కన్పిస్తోందన్నారు. ట్రాన్స్‌కో అధికారులకు తెలిసినా వారు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడం సరికాదన్నారు. తక్షణం వీటిని జనావా సాలకు దూరంగా ఉంచాలన్నారు. లేకుంటే చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్టీయూ డైరీ విడుదల

ప్రజాశక్తి - పామిడిరూరల్

పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో గురువారం సాయంత్రం ఎస్టీయూ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఎంపిపి గుర్రం సుమిత్రమ్మ, జడ్పీటీసీ జయలక్ష్మి తదితరులు క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీయూ స్పందిస్తోందని ఆసంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగభూషణం, డేనియల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ముసలిరెడ్డి, సీనియర్ నాయకులు పెరమసాని రామాంజనేయులు యాదవ్, ఆ సంఘం ఉపాధ్యాయులు శివయ్యఆచారి, ఆదినారాయణ, గోవింద్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, రామతులసీ, రూపా, యాస్మిన్, రాణి సంయుక్త, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-కొత్తచెరువు

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై సత్యసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు గురువారం ర్యాలీ నిర్వహించారు. కళాశాలనుంచి పురవీధులగుండా ర్యాలీ నిర్వహించి నాలుగురోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాలగుర్రప్ప మాట్లడుతూ ప్రతి ఒకరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రుణంలో మరుగుదొడ్లు నిర్మించుకుని, పారిశుధ్యాన్ని పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ


ప్రజాశక్తి-కొత్తచెరువు

స్థానిక ఎమ్మార్సీ భవనంలో యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఎంఇఒ భాస్కర్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ప్రతియేడాది యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా క్యాలెండరు వస్తోందన్నారు. ఈక్యాలండర్ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగమన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు విసి పెద్దన్న, నాయకులు విజయకుమార్, భాస్కర్, క్రిష్టప్ప, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకున్న విద్యార్థులు

ప్రజాశక్తి-గాండ్లపెంట

పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా బాషా వాహనాన్ని విద్యార్థులు కటారుపల్లి పాఠశాల వద్ద గురువారం అడ్డుకున్నారు. విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలకు గేటు పగలిపోవడంతో ఆకతాయిలు రాత్రి సమయంలో అసాంఘిక కార్యకలాపాలతోపాటు, మద్యం తాగి, చెత్తచెదారం వేస్తున్నట్లు చెప్పారు. పాఠశాలకు సెలవులు వస్తే చాలు అధ్వానంగా తయారవుతోందన్నారు. మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ప్రధానోపాధ్యాయులు సంపూర్ణకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



విద్యార్థుల సమస్యను వింటున్న ఎమ్మెల్యే

జన్మభూమి గ్రామసభను అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-తలుపుల

మండలపరిధిలోని కుర్లి పంచాయతీలో గురువారం జన్మభూమి మాఊరు గ్రామసభలను గ్రామస్తులు ఆడ్డుకున్నారు. సర్పంచి అరుణమ్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు గ్రామసభను అడ్డుకున్నారు. గతయేడాది 61రేషన్‌కార్డులు మంజూరైనట్లు చెప్పి, ఇంతవరకు ఎవరికి అందించలేదని విమర్శించారు. ఈ61మందికి కార్డులు ఇచ్చిన తరువాతే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించాలని పట్టుపట్టారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర మహిళాచైర్‌పర్సన్ ఫర్వీనాభాను హాజరుకాగా, తమకు ఇంతవరకు రుణమాఫీ కాలేదని పలువురు మహిళలు ఆమెను నిలదీశారు. కె.రెడ్డివారిపల్లికి చెందిన వన్నూరప్ప మాట్లాడుతూ 20యేళ్లనుంచి గృహం కోసం దరఖాస్తు చేసుకుంటున్నా, ఇంతవరకు మంజూరు కాలేదని ఆమె ముందు ఆవేదన వ్యక్తం చేశారు. 61రేషన్‌కార్డుల లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించాలని కోరారు. ఉన్నతాధికారులతో చర్చించి కానుకలు అందిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో స్పెషలాఫీసర్ మల్లేశ్వరరావు, ఎంపిడిఒ పోలప్ప, డిప్యూటీ తహశీల్దార్ రామచంద్ర, జెఇ వెంకటరమణ, డాక్టర్ సల్మా, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ చందన తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం ఎలా సాధ్యం

♦నిర్మించిన మరుగుదొడ్లకు చెల్లించని బిల్లులు ♦నమ్మకం లేకనే నిర్మాణాలు ఆగాయి ♦అధికారులపై అధికారపార్టీ సర్పంచి ఆగ్రహం



తమ గ్రామంలోని సమస్యను చెబుతున్న సర్పంచి

ప్రజాశక్తి-కదిరి రూరల్

స్వచ్ఛభారత్‌లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేసి, లక్ష్యం సాధించాలని చెబుతున్నారేకాని బిల్లులు చెల్లించకపోతే లక్ష్యం ఎలా సాధ్యమవుతుందని అధికారపార్టీకి చెందిన సర్పంచి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లుల చెల్లింపులో ప్రభుత్వంపైన నమ్మకంలేకనే నిర్మాణాలు ఆగాయని అన్నారు. గురువారం రూరల్ పరిధిలోని పట్నం గ్రామంలో ఆగ్రామ సర్పంచి మహేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని పెద్ద పంచాయతీ అయిన పట్నానికి 845మరుగుదొడ్లు మంజూరైయ్యాయని, గతంలో 340 నిర్మాణాలు చేపట్టారని, వీటిలో 135వాటికి బిల్లులు చెల్లించలేదని అన్నారు. అధికారుల ఒత్తిడితో ప్రస్తుతం నిర్మాణం చేపట్టినా, బిల్లులు రావన అనుమానాలతోనే లబ్ధిదారులు నిర్మాణాలు నిలివేసినట్లు చెప్పారు. ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సమస్యను గతంలో కూడా స్పెషలాఫీర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. పంచాయతీ పాలకులు సహకరించాలని చెబుతున్నారని ఇలా అయితే తాము ఎలా సహకరించాలని ప్రశ్నించారు. ఇన్‌ఛార్జి ఇఒఆర్‌డి ఆదినారాయణ మాట్లాడుతూ బి ల ్ల ల ు మంజూరు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో స్పెషలాఫీర్ రమణారావు, ఎంపిపి లలితమ్మ, పలుశాఖాధికారులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

పజాశక్తి-తలుపుల

స్థానిక 2చౌకధాన్యపు డిపో పరిధిలోని లబ్ధిదారులకు చంద్రన్న కానుకలను సర్పంచి ఫయాజ్ అహ్మద్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడు సంక్రాంతిని సంబరంగా జరుపుకోవాలన్న ఉద్దేశ్యంలో ముఖ్యమంత్రి ఈకానుకలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రహిమాన్, ఇసూప్, డీలర్ మహమ్మద్‌గౌస్, రవి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

7న 5కె రన్

ప్రజాశక్తి-కదిరి రూరల్

పట్టణంలో ఈనెల 7వతేదీన ఉదయం 6గంటలకే 5కెరన్ నిర్వహించనున్నట్లు కమిషనర్ ప్రమీల తెలిపారు. ఈమేరకు ఆమె గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రప్రభుత్వం 5కె రన్ నిర్వహిస్తోందన్నారు. ఈరన్ మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఈకార్యక్రమానికి ప్రజలు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

ప్రజాశక్తి-నల్లచెరువు

మండలపరిధిలో పనిచేసే ఉపాధ్యాయులు అందించిన ఉత్తమ సేవలకు పురస్కారాలు అందించినట్లు ఎంఇఒ తిరుపాల్‌నాయక్ తెలిపారు. ఉపాధ్యాయులు వాణి పద్మజ, సబీనా, జమీలాలకు కందికుంట నారాయణమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో అవార్డులు అందచేసినట్లు చెప్పారు. ఈ అవార్డులు ఇవ్వడం పట్ల మండల ఉపాధ్యాయులు కందికుంట నారాయణమ్మ ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఇలాంటి అవార్డులు ఇవ్వడం వలన ఉపాధ్యాయులకు మానసిక ధైర్యం పొందుతారని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కొత్తచెరువు మండలంలోని జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న 'పల్లె'

ప్రజాశక్తి విలేకరులు

కొత్తచెరువు : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఛీప్‌విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలపరిధిలోని నాగిరెడ్డిపల్లి, ఇరగంపల్లి గ్రామాల్లో గురువారం జన్మభూమి గ్రామసభలు ఆ గ్రామ సర్పంచులు క్రిష్ణవేణమ్మ, సుబ్రమణ్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న పల్లె మాట్లాడుతూ అర్హులైనవారందరికి సంక్షేమపథకాలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఎస్. వాణి, కన్వీనర్ దామోదర్‌నాయుడు, నాయకులు ఎస్.శ్రీనివాసులు, వెంకటేష్, సంజీవరాయుడు, స్పెషలాఫీసర్ ఓబులపతి, తహశీల్దార్ వసంతకుమార్, ఎంపిడిఓ రఘునాథ్‌గుప్త ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

నల్లమాడ: రైతు రుణమాఫీ చేయలేక వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి తోకముడిచి పారిపోయారని, ఛీప్ విఫ్ పల్లె రఘునాథ్‌రెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని రెడ్డిపల్లిలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చేసిన రుణమాఫీ సాహసోపేతమైనదన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో తాను వేయించిన రోడ్లపై జగన్ పాదయాత్ర చేస్తూ, తాను ఏమి అభివృద్ధి చేయదని విమర్శించడం హస్యాస్పందంగా ఉందన్నారు.. ఈకార్యక్రమంలో ప్రత్యేకాధికారి భరత్‌కుమార్, తహశీల్దార్ హమీద్, ఎంపిడిఒ విల్సన్, రెడ్డిపల్లి సర్పంచ్ సూర్యనారాయణ, మండలకన్వీనర్ శివశంకర్, మాజీ కన్వీనర్లు అన్నం లక్ష్మీనారాయణ, దొన్నికోట కేశవరెడ్డి, మైలే రామచంద్ర, ఆసుప్రతి కమిటీ ఛైర్మన్ కె.వెంకటరమణ, ఇసి వెంకటేష్, ఎల్‌ఐసి నరసింహులు, ఆర్‌ఎంపి నాయుడు, రెడ్డిపల్లి రమణ, ఆయాశాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండలపరిధిలోని కటారుపల్లిలో ఆ గ్రామసర్పంచి లత అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలను గురువారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా మాట్లాడుతూ అర్హులైనవారందరికి సంక్షేమపథకాలు అందిస్తామన్నారు. ఎపిఎం పద్మావతిపై గ్రామానికి చెందిన లక్ష్మీదేవితోపాటు పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో మహిళాసంఘాలు ప్రోత్సహించలేదన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో స్పెషలాఫీసర్ వన్నూరుస్వామి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడి శ్రీరాములు, ఆయాశాఖల అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ జి.దేవానంద్, మాజీ ఎంపిటిసి హైదర్‌వలీ, సింగల్‌విండో డైరెక్టర్ ఎస్‌పి హైదర్, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మహమ్మద్‌ఫారూర్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి మాఊరు కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని నగర పంచాయతీ ఛైర్మన్ బెస్త చలపతి, పుడా ఛైర్మన్ కడియాల సుధాకర్ పేర్కొన్నారు. గురువారం 5,6 వార్డులో ఆయా కౌన్సిలర్లు నారాయణరెడ్డి, కడియాల రాము అధ్యక్షతన జరిగిన జన్మభూమిలోకమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి, వైద్యులు నాగరాజునాయక్, సంబంధితాధికారులు, కౌన్సిలర్లు లక్ష్మీదేవి, చెన్నక్రిష్ణమ్మ, నాయకులు చెన్నకేశవులు, చింతా దామోదర్, సతి, పోతులయ్య, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : సంక్షేమపథకాల అమలు చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంటకప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మండలపరిధిలోని మల్లిరెడ్డిపల్లి పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శనగల పద్మావతి,ఎంపిడిఒ రమేష్ బాబు, నాయకులు రాజారెడ్డి, శంకర్‌నాయుడు, నాగమల్లు, ఎంపిపి భూక్యా లక్ష్మీ, హరినాయక్, చంద్రారెడ్డి, తహశీల్దార్ లక్ష్మీనాయక్ ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

నల్లచెరువు: మండలపరిధిలోని పంతులచెరువులో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ సాజిదాబేగం, జడ్పీటీసీ నాగరత్నమ్మ, సర్పంచ్ పార్వతమ్మ, దేవానంద్, తహశీల్దార్ కళావతి,తదితరులు పాల్గొన్నారు.

కదిరి రూరల్ : పట్టణంలోని 7వార్డులో కౌన్సిలర్ కిన్నెర కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు దేవానంద్, ఇస్మాయిల్, ఆల్ఫా ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి- మాఊరు

ఫిర్యాదుల స్వీకరణలో ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-విలేకరులు

అనంతపురం కలెక్టరేట్‌లో...

గ్రామీణ ప్రాంతాలలో సామాన్యులకు ఉన్నత జీవన ప్రమాణాలు పెంపొందించడమే ప్రభుత్వ ధ్యేయమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మూడోవ రోజు రాజీవ్ కాలనీ, రుద్రంపేట పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవా లన్నారు. అనంతరం మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేసిన చెక్కులను, చంద్రన్న బీమా బాండ్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు విద్యార్థులకు స్కాలర్‌షిప్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మూర్తి, వడ్డెర ఫెడరేషన్ చైర్మన్ దేవెళ్లమురళి, రాజీవ్‌కాలనీ సర్పంచి పెదయ్య, బ్రాహ్మణ సంఘం అసోసియేషన్ సభ్యులు రఘునాథరావు, ఎంపిడిఓ ఓబుళమ్మ, ఎఇ శివ ప్రసాద్, ఎంపిటీసీలు అబ్దుల్ రహీం, జయమ్మ, తహశీల్దార్ అన్వర్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి అరుణకుమారి, హౌసింగ్ డిఈ లక్ష్మినారాయణమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ మద్దయ్య, ఎఇ కిష్టప్ప, హెల్త్ ఆఫీసర్ ఆదిశేషు, సిడిపిఒ శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల రూరల్‌లో..

5వ విడుత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మలసముద్రంలో గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ మసూద్‌వలి, జన్మభూమి ప్రత్యేకాధికారి ఇఒఆర్‌డి అంజినప్ప, ఐఇసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, డాక్టర్ మోనా, గ్రామ విఆర్‌ఒ, పశువైద్యడాక్టర్లు తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చిట్టామంగమ్మ మాట్లాడుతూ టిడిపి వల్లనే అభివృద్ధి చెందిందని చెప్పారు. అనంతరం స్కూల్ పిల్లలతో కలిసి స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. ఈ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

కార్యక్రమంలో మండల అధికారులు, మాజీ ఎంపిటిసి నాయకులు, కిష్టప్ప, డీలర్ రామ్మోహన్, గ్రామ సర్పంచి మంగమ్మ పాల్గొన్నారు. గౌనివారిపల్లిలో జరిగిన జన్మభూమిలోఎంపిడిఒ ఆజాద్, ప్రత్యేక అధికారి ఎంఇఒ కలీముల్లా, ఎంపిటిసి సభ్యులు నాగభూషణం, డాక్టర్ బండారాజా పాల్గొన్నారు.

చిలమత్తూరులో...

పంచాయతీల అభివృద్ధికి ప్రజలే భాగస్వాములని , అభివృద్ధిలో జిల్లాలోనే హిందూపురం నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండగా రాష్ట్రంలో ఏడవ స్థానంలో ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ రామాంజినేయులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొడికొండ పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన జన్మభూమి- మాఊరు ఐదవ విడుత కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జడ్పీ సిఇఒ శోభా స్వరూపారాణి, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రెడ్డి, డ్వామా పీడీ జ్యోతిబసు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి విశ్వనాథ్ చెత్తతో సంపద పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం సర్పంచి బాలాజి అధ్యక్షతన జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో పంచాయతీ రాజ్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో మిషన్ అంత్యోదయ కింద 83 పంచాయతీలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయని ప్రకటించగా వాటిలో 33 పంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు వీరయ్య, తహశీల్దార్ మారుతి, ఎంపిడిఒ రమణమూర్తి, ఎంఇఒ సురేష్‌బాబు, సర్పంచి బాలాజి, జడ్పీటీసీ లక్ష్మినారాయణ రెడ్డి, ఎపిఒ అమరావతి, టిడిపి రాష్ట్రకార్యదర్శి అంజినప్ప, చంద్రదండు ఉపాధ్యక్షులు అన్సార్ అహ్మద్, నాయకులు శివప్ప, పాపన్న, నందీష్, అశ్వర్థప్ప పాల్గొన్నారు.

అమరాపురంలో...

ఐదవ విడుత జన్మభూమి-మాఊరు సమస్యల పరిష్కార వేదిక అని సిరికల్చర్ జాయింట్ డైరెక్టర్ సుబ్బరామయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సర్పంచి శివలింగమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేకాధికారి రామేశ్వరరావు, ఎంపిపి గోవిందరాయ, జడ్పీటీసీ రత్నమ్మ నరసింహమూర్తి, ఎంపిడిఒ రామారావు, ఎంఇఒ సత్యనారాయణ తహశీల్దార్ ఓబన్న, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ మల్లికార్జున వైద్యాధికారి అశ్వినీచంద్, ఎఇఇ లక్ష్మీపతి, హౌసింగ్ ఎఇ అనిల్ కుమార్, కో ఆప్షన్‌సభ్యులు తిమ్మేగౌడ్, కన్వీనర్ శివరుద్రప్ప, ఫారెస్ట్ అధికారి సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భీమన్న, గౌడేరప్ప, మల్లి కార్జున ఈరేలింగప్ప, శివకుమార్ నాయకులు పాల్గొన్నారు.

అగళిలో..

మూడు నెలలోల అగళికి నీరిస్తామని ఎమ్మెల్యే ఈరన్న పేర్కొన్నారు. మండలంలోని నరసాంబూదిలో ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోవురోజుల్లో మండలంలోని అన్ని చెరువులకు నీరు అందిస్తామని మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిరిజ నాగరాజు, ఎంపిటిసి నరిసంహప్ప, జెడ్పిటిసి శైలజారామకృష్ణ, ఎంపిపి లక్ష్మమ్మ బసవరాజు, మాజీ ఎంపిపి రామకృష్ణప్ప, సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్‌మూర్తి, రాష్ట్ర టిడిపి నాయకులు తిమ్మప్ప, మండల జనరల్ సెక్రటరీ జయరాం, షౌకత్ అలీఖాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

గుడిబండ

అర్హులందరికి సంక్షేమ పథకలు అందిస్తామని ఎమ్మెల్యే ఈరన్న పేర్కొన్నారు. మండల పరిధిలోని మోరుబాగల్, జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఈరన్న మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించామని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలను మోరుబాగల్, గుణేమోరు బాగల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ శ్రీనివాసమూర్తి, ఎంపిపి సన్నీరప్ప, మండలకన్వీనర్ మద్దనకుంటప్ప, ఐసిడిఎస్ సిడిపిఒ ఇందిరాదేవి, సర్పంచులు జయన్న, ఎంపిటిసి కిష్టప్ప, రాజేంద్ర నాయకులు గుండే గౌడ్, పురుషోత్తం, విజయప్ప, నాగభూషణ, కో ఆప్సన్ మెంబర్ సత్యనారాయణ, ఎంపిడిఒ శివయ్య, తహశీల్దార్ మోహన్‌దాస్ పాల్గొన్నారు.

పరిగిలో...

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మరగుదొడ్ల నిర్మాణ పనులో లోపాలు ఉన్నాయని వాటిని సరిచేయాలని వైసిపి నాయకులు ప్రభు, వెంకటరమణ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం పరిగి మండల పరిదిలోని పైడేటిలో జన్మభూమి, మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులకు చుక్కెదురైంది.

పెనుకొండ రూరల్‌లో..

మండల పరిధిలోని రాంపురం, వెంకటరెడ్డిపల్లి పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ఎమ్మెల్యే బికె పార్థసారధి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చామన్నారు.కియా కార్లపరిశ్రమలో 40వేల ఉద్యోగ అవకాశం కల్పిస్తామని, స్థానికులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం గృహ నిర్మాణాల మంజూరు పత్రాలు, డ్వాక్రారుణాలు, గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గృహనిర్మాణశాఖ ఇఇ చంద్రమౌళిరెడ్డి, సర్పంచి పద్మావతి, ఎంపిపి యశోదాకేశవయ్య, జడ్పీటీసీ నారాయణస్వామి, మండల కన్వీనర్ శ్రీరాములు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-అమరాపురం

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నృత్య రూపంలో మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పించారు. ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, లేకపోతే బహిరంగ మల,మూత్ర విసర్జనతో అంటువ్యాధుల ప్రబలే అవకాశ ముందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛభారత్‌లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అదేవిధంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యార్థులు నృత్య, నాట్య, కళా ప్రదర్శన చేపట్టడం అందరినీ ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో ఎంఇఒ సత్యనారాయణ, ఎఒ శేకన్న, నరసిహమూర్తి, మహిళా మండలి సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మిదేవి తదితర శాఖాధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

జన్మభూమి కార్యక్రమంలో బాగంగా రూరల్ మండలంలోని బీరేపల్లిగ్రామంలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ విశ్వనాథ్, అగ్నిమాపక అధికారి అశ్వర్థ ఆధ్వర్యంలో గురువారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా రైతులు వేసవి కాలం సమీపిస్తుండటంతో అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చిన్న ప్రమాదం జరిగిని ఆస్తినష్టంతో పాటు పంట పొలాల్లో చెట్లు పశువుల మేత కోల్పోయే అవకాశం ఉందన్నారు. రైతులు గడ్డివాములు విద్యుత్‌తీగల కింద భాగంలో నిల్వ ఉంచరాదన్నారు. ప్రతి ఒక్కరూ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి వివరించి సంక్రాంతి కానుకలు, నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుభద్రమ్మ, జడ్పీటీసీ ఆదినారాయణ, అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వలంటీర్లు సేవ చేసేందుకు సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

విపత్తులు ఎక్కడ జరిగినా శిక్షణ పొందిన వాలంటీర్లు సేవలు అందించడానికి సిద్ధంగా ఉండాలని రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ శిర్రప్ప పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మహిళా కలాశాలలో యువజన సంక్షేమ శాఖ సహకారంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ విపత్తు స్పందన సర్వీస్‌శాఖ సంయుక్తంగా రెడ్‌క్రాస్, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సిసి వాలంటీర్లకు ప్రథమ చికిత్స పై మూడురోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హేమలత అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా వైస్ ఛైర్మన్ శిర్రప్ప, రీజనల్ కోఆర్డినేటర్ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందదర్భంగా వారు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 192 దేశాలలో పనిచేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో విపత్తులకు గురైన వారికి సేవలు అందించాలన్నారు. ఈ శిక్షణలో భాగంగా మూడురోజుల పాటు వివిధ ప్రథమ చికిత్సలపై ప్రత్యేక శిక్షణ అందిస్తామని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ నాగమణి, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ పోలయ్య, రెడ్‌క్రాస్‌ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ పాల్గొన్నారు.

యువమోర్చా ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు



జ్యోతి ప్రజల్వన చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-బాగేపల్లి

పట్టణంలోని యువమోర్చా ఆధ్వర్యంలో శిక్షణా శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ జిల్లా అధ్యక్షులు సంతోష్, ముఖ్యకార్యదర్శి లోకేష్, తాలూకా అధ్యక్షులు ఆంజనేయులు, సమావేశానికి హాజరు కాగా ఐటి సెల్ అద్యక్షులు సంతోష్ మాట్లాడుతూ కాంగ్రెస్ 60 సంవత్సరాలుగా చేయని అభివృద్ధి నరేంద్రమోడీ మూడున్నర సంవత్సరంలో చేసి చూపారని తెలిపారు. ఆయన సారథ్యంలో ఇండియా అభివృద్ధిలో ప్రపంచ దేశాల సరసన సత్తా చాటుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అద్యక్షులు చంద్రమోహన్, మండల ప్రధాన కార్యదర్శి నంజేగష్‌రె డ్డి, నాయకులు ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి 25 కుటుంబాలు చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బికె

ప్రజాశక్తి-పెనుకొండ

మండలంలోని గోనిపేటతండాకు చెందిన 25 కుటుంబాలు ఎమ్మెల్యే పార్థసారధి సమక్షంలో టిడిపిలోకి చేరారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఎమ్మెల్యే బికె పార్థసారధి, కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాము చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరుతున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో గోనిపేట తండా బ్రిడ్జి నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చి నెరవేర్చానని తెలిపారు. అదేవిధంగా రూ.50 లక్షలతో సిమెంట్‌రోడ్లు ఆ గ్రామంలో వేయించనున్నట్లు చెప్పారు. అదనంగా మరో రూ.30 లక్షలు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాములు, సర్పంచి అశ్వర్థ నారాయణ, నాయకులు లక్ష్మినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన ర్యాలీ

గుడిబండ: గుడిబండలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే మరుగుదొడ్ల నిర్మాణంపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పురవీధుల గుండా ర్యాలీగా వెళ్లి బస్టాండ్ ప్రాంతంలో మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రత ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకొని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కలాశాల ప్రిన్సిపాల్ రామదాస్‌నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

హిందూపురం టౌన్: పట్టణంలోని సాంఘీకసంక్షేమ గురుకుల పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు. ఇదే సందర్భంగా విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించి గ్రూప్‌లు నిర్ధారించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐ చిన్న గోవిందు మాట్లాడుతూ రోటరీక్లబ్ వారు విద్యార్థుల పట్ల తీసుకున్న శ్రద్ధ అభినందనీయమని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షులు శివయ్య, మెంబర్లు ఓబులకొండయ్య, నాగరాజురావు, ఆదినారాయణ, రమేష్, పాఠశాల హెచ్‌ఎం విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో వైద్యం చేయలేదని ధర్నా

ప్రజాశక్తి-గుత్తి

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళకు వైద్యం చేయకుండా ఆసుపత్రి పారిశుధ్యం విభాగపు కాంట్రాక్టర్ శ్రీనివాసులు అడ్డుకున్నాడని నెపంతో మున్సిపల్ కార్మికులు గురువారం ఆసుపత్రి వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతు గురువారం జరిగిన రోడ్డు ప్రమాదానికి గురైన మున్సిపాలిటీ కార్మికురాలు వెంకటమ్మను చికిత్స నిమిత్తం ఆసుపత్రి తరలించారన్నారు. ఆసుపత్రి సిబ్బంది వెంకటమ్మకు చికిత్స చేస్తుండగా కాంట్రాక్టర్ శ్రీనివాసులు చికిత్స చేయరాదని అడ్డుపడ్డాడని ఆరోపించారు. గాయపడ్డ వారికి చికిత్స చేయకుండా అడ్డుపడడం ఎంతవరకు న్యాయం అన్నారు. గాయపడ్డ వారికి ఏదైన జరిగితే ఎలాగని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనివాసులు పై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆందోళనకారులతో మాట్లాడి ధర్నాను విరమింపచేశారు.



ఆందోళనలో పాల్గొన్న కార్మికులు

జన్మభూమి గ్రామసభల్లో నిరసనల వెల్లువ

ప్రజాశక్తి- విలేకరులు

బుక్కరాయసముద్రం : మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాన్ని రైతులు అడ్డుకున్నారు. సమస్యలను పరిష్కరించాలని కాళ్ల అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగున్నా చేయని అధికారులు జన్మభూమిలో ఏమి చేస్తారంటూ ప్రశ్నించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రామక్రిష్ణయ్య, ఎంపిడిఒ ప్రదీప్‌కుమార్ అనంతరం జడ్పిటిసి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పుట్లూరు మండల గ్రామసభలో అధికారులతో ప్రజల వాగ్వాదం

తాడిపత్రి : ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా తిరిగి జన్మభూమి కార్యక్రమాన్ని ఎందుకు చేపట్టారని సిపిఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సిపిఐ కాలనీలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో సిపిఐ నాయకులు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు రంగయ్య, టౌన్ కార్యదర్శి బి.చిరంజీవులు, ఉమాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : హెచ్ఎల్‌సి నీటిలే జన్మభూమి అధికారులు తాగాలంటూ సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య నిరసన తెలిపారు. గురువారం మండలంలోని అరకటివేముల, కందికాపుల, కొండేపల్లి పంచాయితీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. కందికాపులలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో కందికాపుల గ్రామస్తులు తాగునీటి సమస్యపై అధికారులను నిలదీశారు. సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పుల్లన్న, ఎంపిడిఒ మధుసూదన్‌రెడ్డి ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్ : మండల పరిధిలోని తిమ్మాపురం, నక్కనదొడ్డి, గుండాల గ్రామాలలో గురువారం జరిగిన గ్రామసభల్లో ఆయా గ్రామాల ప్రజలు పలు సమస్యలపై అధికారులను, నాయకులను ప్రశ్నించారు. తిమ్మాపురం గ్రామంలో జరుగుతున్న కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ ప్రసంగం పూర్తి కాకముందే గ్రామస్తులు అయన చుట్టు చేరి పలు సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. ఇందిరమ్మకాలనీలో పెద్దఎత్తున మురుగు నీరు పారడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వెంటనే కల్వర్టును నిర్మించాలని వైసిపి నాయకులు బాబూరావ్ కోరారు. తిమ్మాపురం గ్రామంలో పంచాయతీ స్థలాన్ని అధికార పార్టీకి చెందినవారు కబ్జాలకు పాల్పడుతున్నారని ఫలితంగా భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాలకు గ్రామ అభివృద్ధికి ఇబ్బందికరపరిస్థితులు ఎదురవుతాయని పలువురు ఫిర్యాదు చేవారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సులోచనమ్మ, తులసీరామ్‌చౌదరి, ఎంపిపి రాయల్‌రామయ్య, ఆయాశాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-శింగనమల

మండల పరిధిలోని ఆకులేడు గ్రామ జడ్పిహెచ్ హైస్కూల్ విద్యార్థులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ మరుగుదొడ్లను వేగవంతంగా నిర్మించుకోవాలని పలువురికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సాంబశివారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి, సుజాత, ప్రవీణా, రత్నమ్మ, మహబూబ్‌బీ, ఆదినారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీపై పాము

ప్రజాశక్తి-పుట్లూరు

మండల పరిధిలోని కడవకల్లు దళితవాడ ప్రాథమిక పాఠశాల ప్రహరీపై గోడపై గురువారం పాము కన్పించడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రహరీ పక్కన ముళ్లపొదలు, చెత్తచెదారం ఎక్కువగా ఉండటంతో పాములు ప్రహరీపై ఎక్కుతున్నాయని ఇవి ఎక్కడ పాఠశాల గదుల్లోకి వస్తాయోనని విద్యార్థులు భయపడుతున్నారు. సమస్యను అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని ఉపాధ్యాయులు చెప్పారు.

అన్నదానం

ప్రజాశక్తి-గుత్తి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం గుత్తిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు , మార్కెట్ యార్డులోని వేరుశనగ కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులకు భోజన వసతి కల్పించారు. లయన్స్ క్లబ్ ఏర్పడి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా 10 రోజుల పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టినట్టు లయన్స్ క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ రుఖియా బేగం తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు విరుపాక్షి రెడ్డి , జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిలో ప్రజాస్వామ్యం ఖూనీ

ప్రజాశక్తి-తాడిపత్రి

తాడిపత్రిలో ప్రజలకు, పత్రికా విలేకరులకు స్వాతంత్ర్యం లేదని 23వ వార్డు టిడిపి కౌన్సిలర్ జయచంద్రారెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన తన నివాసగృహంలో మాట్లాడుతూ తాడిపత్రిలో ముందునుంచి పార్టీకోసం నిరంతరం కృషి చేసిన టిడిపి కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి విధానాల కారణంగా పార్టీ బలహీనపడుతోందన్నారు. తాడిపత్రి మున్సిపల్ వైస్ ఛైర్మన్ జిలాన్‌బాషా తన నోటిని అదుపులో ఉంచుకోవాలని హితవుపలికారు. తాను కోవర్టుగా పనిచేస్తున్నానని కొందరు ఆరోపించటం భావ్యంకాదన్నారు. మున్సిపాలిటీలో అక్రమాలు జరిగాయనిగతంలో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశానని దానికి కట్టుబడి ఉంటానని అన్నారు. తనపై ఆరోపణలు చేసిన వారు సాక్ష్యాలు చూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని సవాల్ చేశారు.

కేంద్ర, రాష్ట్రాలపై ఇక మిలిటెంట్ల పోరాటాలు

సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కె. రామకృష్ణ

ప్రజాశక్తి- గుంతకల్లు

కేంద్ర,రాష్ట్రాలలో అరాచక పరిపాలన సాగిస్తున్న బిజెపి,టిడిపి ప్రభుత్వాలపై 2018 ఏడాదంతా సిపిఐ ఇక మిలిటెంట్ పోరాటాలు సాగిస్తుందని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామక్రిష్ణ అన్నారు.గురువారం గుంతకల్లుకు వచ్చిన ఆయన స్థానిక హంపిరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో జరుగనున్న సిపిఐ మహాసభలకు హాజరు అయిన అనంతరం దళితులను అగ్రవర్ణాలు బహిష్కరించిన గ్రామమైన రుద్రవరాన్ని సందర్శిస్తామన్నారు జనవరి 25 నుండి రాష్ట్రంలోని జిల్లాల్లో మహాసభలను నిర్వహిస్తా మన్నారు . దేశ వ్యాప్తంగా మతతత్వాన్ని రెచ్చగొడుతూ బిజెపి తో సిఎం చంద్రబాబు జతకట్టడం సరైంది కాదని అన్నారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే అమరావతి, పోలవరం జపం చేస్తూ మూడున్నరేళ్ల కాలయాపన చేశాడన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భీమలింగప్ప,నియోజకవర్గ కన్వీనర్ బి.గోవిందు,నాయకులు అబ్దుల్ వహాబ్,వీరభద్రస్వామి, మహేష్,ఎస్ఎండి.గౌస్ తదతరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

ప్రజాశక్తి-గుంతకల్లు

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎంఆర్‌పిఎస్ జిల్లా క్రమశిక్షణ కమిటీ ఛైర్మెన్ భీమలింగ అన్నారు.మందక్రిష్ణ అరెస్టును నిరసిస్తూ గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు.ఈ సందర్భంగా భీమలింగ మాట్లాడుతూ శాంతియుతంగా దీక్షలు చేస్తున్న తమ నాయకుడు మందక్రిష్ణను అక్రమంగా అరెస్టు చేయించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రిస్వామి,పక్కీరప్ప,రామాంజినేయులు,సంపత్,లాలెప్ప,దేవేంద్ర,శ్రీరాములు తదితరులున్నారు.

ఎమ్మెల్యే చేతులు మీదుగా రైతురథం పంపిణీ

గుంతకల్లు రూరల్: మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో మహిళా రైతుకు రైతురథం పథకం కింద మంజూరైన ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మికి రైతురథం కింద ట్రాక్టర్ మంజూరైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం ఈ సంవత్సరం 67 ట్రాక్టర్లు మంజూరుకాగా గుంతకల్లులో 18 ట్రాక్టర్లను పంపిణీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయల్ రామయ్య, సింగిల్‌విండో ఛైర్మన్ పాలమల్లికార్జున, మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెంకటేశ్వర్లు, సీనియర్ టిడిపి నాయకులు మస్తానప్ప వ్యవసాయ అధికారి రామక్రిష్ణుడు, ఎపిడి విజయలక్ష్మి, తహశీల్దార్ హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.



ట్రాక్టరును నడుపుతున్న ఎమ్మెల్యే

ప్రజల రుణం తీర్చుకుంటాం



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న మండలి ఛీప్‌విప్ పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి విలేకరులు

కూడేరు:ఉరవకొండ నియోజకవర్గం ప్రజలకు శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరించి 20 ఏళ్ళ రుణం తీర్చుకుంటానని టిడిపి శాసన మండలి ఛీప్‌విప్ పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం కూడేరు మండలం ముద్దలాపురం, జల్లిపల్లి గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. మండలంలోని ఇప్పేరు, ముద్దలాపురం చెరువులు, కూడేరు తెగినకట్ట తోపాటు ఓబుళయ్య (కుంట) చెరువుకు నీళ్ళిచ్చి వచ్చే ఎన్నికల్లో మండల ప్రజలను ఓట్లు అడుగుతానని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను నేరుగా నేరుగా తెలుసుకున్న పయ్యావుల అక్కడే ఉన్న ప్రతి శాఖ అధికారులతో ప్రజలకు వివరణ, సమాధానాలు చెప్పించారు. ఈ కార్యక్రమంలోహంద్రీనీవా జిల్లా అధికారి జలందర్, ఆర్‌డిఒ మలోలా,స్పెషలాఫీసర్ కోదండరామ్మూర్తీ, హౌసింగ్ డిఇ క్రిష్ణరావు, ఎంపిడిఒ లక్ష్మీనారాయణ, తమశీల్దార్ వసంతలత, సిఐ శివనారాయణస్వామి, ఆయాశాఖల అధికారులు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : గత ప్రభుత్వ హయాంలో పేదప్రజలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ బిల్లులను బొక్కిన అక్రమార్కులపై బాధితులు పోలీసు కేసులు పెట్టాలని ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ అన్నారు.గురువారం పట్టణంలోని 13,16,17,19 వార్డులలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇళ్ల స్థలాలు ఎక్కడ ఇచ్చినది కూడా పేదలకు తెలుపకుండా అప్పటి అధికారులు, కౌన్సిలర్లు కుమ్మక్కై కోట్ల రూపాయలు కొల్లగొట్టారని అలాంటి వారిపై ప్రజలే కేసులు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కోడెల అపర్ణ,వైస్‌ఛైర్మెన్ శ్రీనాథ్‌గౌడ్,కమీషనర్ సత్యనారాయణ ఆయాశాఖల అధికారులు, కౌన్సిలర్లు రమేష్‌గౌడ్, శకుంతలమ్మ, సుశీలమ్మ, గుత్తి యాస్మిన్, లక్ష్మీనారాయణ, టిడిపి పట్టణాధ్యక్షులు బండారు ఆనంద్, మార్కెట్ యార్డు ఛైర్మెన్ వెంకటేశులు నాయకులు సంజీవరాయుడు, తలారి మస్తానప్ప తదితరులు పాల్గొన్నారు.

పామిడిరూరల్ : మున్సిపాలిటీ పరిధిలో పి.కొండాపురంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో మున్సిపల్ ఛైర్మన్ గౌస్‌పీరా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమణారెడ్డి, ఎంపిడిఒ రమేష్‌నాయక్, ఆయాశాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న తమ్మారెడ్డి భరద్వాజ

నేత్రదానం పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

మరణానంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా మరొకరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని ప్రముఖ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ పేర్కొన్నారు. సాయి సంస్థ ఆధ్వర్యంలో నేత్ర దానం చేయాలంటూ రూపొందించిన పోస్టర్లను గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మానవతా కన్వీనర్ తరిమెల అమర్‌నాథ్ రెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాచపాళెం, సిపిఎం కార్యదర్శి వి.రాంభూపాల్. సాయి సంస్థ అధ్యక్షులు విజయసాయి కుమార్, సభ్యులు కిరణ్ , బాలు, రఘు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకునికి జీవన సాఫల్య పురస్కారం

ప్రజాశక్తి-ఎస్కేయూ

విశ్వవిద్యాలయంలోని ఎంబిఎ విభాగం అధ్యాపకులు కె.వేణుగోపాల్‌రావుకు భారతి దాసన్ యూనివర్శిటీ ప్రతిష్టాత్మక జీవన సాఫల్య పురస్కారం అందజేస్తున్నట్లు పిఆర్‌ఒ బాలక్రిష్ణ తెలపారు. ఈయన ప్రస్తుతం న్యూజిల్యాండ్‌లో ఫైనాన్సియల్ మార్కెట్ ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ అనే అంశం మీద జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు వెళ్లారు. స్వదేశానికి తిరిగి వచ్చిన అనంతరం అవార్డును స్వీకరించబోతున్నట్లు తెలిపారు.

పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-ఎస్కేయూ

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలోని కబీర్ అహ్మద్‌కు వర్శిటీ పిహెచ్‌డి ప్రధానం చేసింది. ఈయన విభాగంలోని ప్రొఫెసర్ టి.భాస్కర్‌రెడ్డి పర్యవేక్షణలో మల్టీపుల్ రోబర్ట్స్ కొలాబిరేటీవ్ వర్కింగ్ ఇన్ ఇమేజ్ ప్రాసెసింగ్ అనే అంశంపై పరిశోధన గావించారు.

వ్యవస్థలో మార్పు కళాప్రదర్శనలతో సాధ్యం

సమాజాన్ని జాగృతం చేసే సినిమాలు రావాలి
సినీ దర్శకులు, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అన్ని రంగాలలో గ్లోబలైజేషన్ ప్రవేశించిన నేపథ్యంలో వ్యవస్థను మార్చగల శక్తి కళా ప్రదర్శనలకు మాత్రమే ఉందని సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ పేర్కొన్నారు. విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో "సంస్కృతి రంగం- నేటి సవాళ్లు" అనే అంశంపై సదస్సును నిర్వహించారు. విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్ర నాయకురాలు డాక్టర్ ప్రగతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు మోడ్రన్ చిత్రాల వైపు ఆకర్షితులవుతున్నారని, సమాజాన్ని జాగృతం చేసే సినిమాలు రావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. కళలకు కుల,మత బేధం ఉండదని, సమాజాన్ని ఆలోచింపజేసి మంచి వైపు నడిపించే సంస్కృతి, కళలు ప్రజాదరణ పొందినప్పుడే దేశం బాగుపడుతుందని అన్నారు. మన సంస్కృతిని విలువలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్క ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. నైతికతను చాటడానికి ప్రజల్లో చైతన్యం నింపడానికి మీడియా, సినిమా రంగం, సోషల్ మీడియా పని చేయాలని కోరారు. వ్యవస్థలో ప్రజలను ఆలోచింప జేసే శక్తి సినిమా రంగానికి, మీడియా, సోషల్ మీడియాకు ఉందన్నారు. గతంలో సినిమా రంగానికి నేటి సినిమా



మాట్లాడుతున్న సినీ ప్రముఖులు తమ్మారెడ్డి భరద్వాజ

రంగానికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. గతంలోనూ మంచి ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రభావితం చేసే సినిమాలు వచ్చాయని అన్నారు. కొన్ని సమాజాన్ని తప్పుదోవ పట్టించే చిత్రాలు కూడా వచ్చాయన్నారు. అయితే ప్రజలు మంచి సినిమాలను ఆదరించే వారున్నారని అన్నారు. సమాజాన్ని దప్పుదోవ పట్టించే సంస్కృతిని వీడి సమ సమాజ స్థాపన కోసం, ఆరోగ్యవంతమైన వ్యవస్థ ఏర్పాటునకు సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఉండాలన్నారు.

ప్రజానాట్య మండలి తెలంగాణ అధ్యక్షులు దేవేంద్ర మాట్లాడుతూ సమాజంలో మనిషి అనే వాడు ప్రతి ఒక్కరూ కమ్యునిస్టుగానే ఉంటారని, తమ గొంతును స్వేచ్ఛగా ప్రకటించే హక్కును కోరుకుంటాడని తెలిపారు. భావ ప్రకటనా స్వేచ్ఛ హరించబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారసత్వ ప్రజా సంస్కృతిని సుస్థిరం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత సింగమనేని నారాయణ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహిత రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, మానవత అమర్‌నాథ్‌రెడ్డి, రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, నగర కార్యదర్శి నాగేంద్రకుమార్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా పనులు అడ్డగింత

పరిహారం చెల్లించాలంటూ రైతుల ఆందోళన

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

నగర పంచాయతీ పరిధిలో పెద్దకమ్మవారిపల్లి వద్ద 9వ ప్యాకేజీ హంద్రీనీవా పనులు అధికారులు పోలీసుల రక్షణతో ప్రారంభించారు. గురువారం రెవెన్యూ, హంద్రీనీవా శాఖల అధికారులతో పాటు పోలీసుల నడుమ పనులు చేపట్టడానికి అక్కడికి చేరుకున్నారు. తమకు న్యాయపరమైన పరిహారం ఇచ్చేవరకు పనులు జరగనీయమని, గతంలో రైతులు అడ్డుకోవడమేగాక, హైకోర్టులో స్టే ఉత్తర్వులు తెచ్చుకున్నారు. మండలానికి దగ్గరగా తమ భూములుండడంతో ఎకరాకు రూ.23లక్షల చాలదని, రైతులు ముమ్మనేని వెంకటరాముడు, క్రిష్టప్ప, నారాయణస్వామితోపాటుఆరుమంది రైతులు కోర్టును ఆశ్రయించారు. దీంతో 800 మీటర్ల హంద్రీనీవా కాలువ పనులు నిలిచిపోయాయి. తాజాగా హైకోర్టు డివిజన్ బెంచ్ ఎకరాకు రూ.23లక్షతోపాటు అదనంగా అందులో సగం మరో రూ.11.50లక్షలు కోర్టులో జమ చేశామని, ఒకవేళ తుది తీర్పులో రైతులకు మరింత పరిహారం ఇవ్వాలని ఉత్తర్వులు ఇస్తే, తీసుకోవచ్చని స్పష్టం చేస్తూ తగిన ఉత్తర్వులు ఇచ్చింది. అంతవరకు కాలువ పనులు అడ్డుకోవద్దని న్యాయపోరాటం చేసుకోవచ్చని తెలిపింది. ఆ ఉత్తర్వుల మేరకు అధికారులు పనులు ప్రారంభించడానికి వచ్చారు. రైతులు, మహిళలు అడ్డుకొనగా, కొంతసేపు



పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

రైతులు, అధికారుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. చివరకు పోలీసులు రైతులను లాగివేసి, గుత్తేదారులతో యంత్రాలద్వారా పనులు ప్రారంభించారు. తిరిగి కోర్టును ఆశ్రయిస్తామని బాధిత రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఒ రామమోహన్, తహశీల్దార్ సత్యనారాయణ, హంద్రీనీవా ఇఇ శ్రీనివాసులు, డిఇ విశ్వనాథ్, డీఎస్పీ రామవర్మ, సిఐలు ఆంజనేయులు, రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర సాధనకు కృషి చేద్దాం

వైస్ ఛాన్సలర్ కె.రాజగోపాల్

ప్రజాశక్తి-ఎస్కేయూ

విద్యార్థులు, ఉద్యోగులు కలిసి కట్టుగా స్వచ్ఛఆంధ్ర సాధనకు బాటలు వేద్దామని వైస్ ఛాన్సలర్ కె.రాజగోపాల్ అన్నారు. విశ్వవిద్యాలయంలోని కృష్ణదేవ రాయల విగ్రహం నుంచి స్వచ్ఛ ఆంధ్ర సాధనే ధ్యేయంగా జరిపిన భారీ ర్యాలీలో వైస్ ఛాన్సలర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను భాగస్వాములుగా చేసి ఆరోగ్య సమాజాన్ని తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితాన్ని ఇస్తుందన్నారు. ర్యాలీ అనంతరం సెంట్రల్ లైబ్రేరీ మరియు చుట్టుపక్కల అధికారులు పరకలు చేతబట్టి చెత్తా, చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ హెచ్.లజపతిరాయ్, రిజిస్ట్రార్ కె.సుధాకర్‌బాబు, ఆర్ట్స్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్స్ రెడ్డి వెంకటరాజు, పుల్లారెడ్డి, అధ్యాపకులు రాఘవేంద్రరావు, ప్రభు, వెంకటసుబ్బయ్య, క్రిష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

'లా' విభాగం ఆధ్వర్యంలో...

విశ్వవిద్యాలయంలోని లా విభాగం ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పుల్లారెడ్డి, అధ్యాపకులు విద్యాసాగర్‌రెడ్డి, ప్రతాప్ పాల్గొన్నారు. కెమిస్ట్రీ విభాగంలో కూడా స్వచ్ఛఆంధ్రప్రదేశను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభాగపు అధిపతి రవీంద్రరెడ్డి, డీన్ హుసేన్‌రెడ్డి, అధ్యాపకులు వెంకట రమణ, అనిత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జివి.రమణ, మల్లికార్జునరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. లైబ్రరీ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛఆంధ్రలో విభాగదిపతి రవీంద్ర, అధ్యాపకులు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. అన్ని విభాగంలో జరిగిన కార్యక్రమాల్లో వర్శిటీ రెక్టార్ హెచ్.లజపతి రాయ్, సైన్స్, అర్ట్స్ కళాశాలల ప్రిన్సిపల్స్ రెడ్డి వెంకటరాజు, ఎస్‌వి.పుల్లారెడ్డి పర్యవేక్షించారు.

గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో

వర్శిటీ గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర మరియు ఓడిఎఫ్ కార్యక్రమాలను కక్కలపల్లి కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభాగపు అధిపతి శివప్రసాద్, అధ్యాపకులు మల్లికార్జునరెడ్డి, శోభలత, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఎన్‌ఎస్‌ఎస్ మరియు జాగ్రఫీ విభాగం ఆధ్వర్యంలో జంగాలపల్లి గ్రామంలో ర్యాలి నిర్వహించి సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ కృష్ణకుమారి, ప్రోగ్రామ్ ఆఫీసర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గజల్ శ్రీనివాస్‌ను శిక్షించాలి

ఐద్వా ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఆఫీసులో పని చేస్తున్న మహిళను లైంగికంగా వేధించిన సంఘటనను ఖండిస్తూ ఐద్వా ఆధ్వర్యంలో గురువారం గజల్ శ్రీనివాస్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సావిత్రి మాట్లాడు తూ గజల్ శ్రీనివాస్‌ను సమర్థిస్తూ మంత్రి మాణిక్యరావు ఉద్దేశ్య పూరకంగానే శ్రీనివాస్‌పై ప్రచారం చేస్తున్నారనడం చాలా బాధాకరం అన్నారు. మహిళలపై లైంగిక వేధింపులకు గురి చేసే వ్యక్తులు ఎంత పెద్ద మనుషులైనా వారిని కఠినంగా శిక్షించినప్పుడే మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. నిందితులను శిక్షించడం వల్ల వేధింపులకు గురవుతున్న మహిళలు కూడా ధైర్యంగా తమకు జరిగే అన్యాయాన్ని అధికారుల దృష్టికి



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఐద్వా మహిళలు

తీసుకెళ్లగలుగుతారని తెలిపారు. దోషి ఎంత పెద్ద మనిషి అయినా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మిదేవి, నగర అధ్యక్ష కార్యదర్శులు యమున, చంద్రిక, నాయకులు ఉమా, విజయ, ఎస్ఎఫ్ఐ నాయకురాలు సుశీల తదితరులు పాల్గొన్నారు.